అక్షర విజేత
రిపోర్టర్స్ కావలెను
బి. అనిల్‌కుమార్, ఎడిటర్
77028 66885

తెలుగు జాతీయ దినపత్రిక
అక్షర విజేత
నిజం నిర్భయం నిష్పక్షం
తెలంగాణ

B. ANIL KUMAR
CHAIRMAN & CHIEF EDITER
7702866885
9059324231
RNI TELTEL/2021/81079
తెలుగు జాతీయ దినపత్రిక
అక్షర విజేత
నిజం నిర్భయం నిష్పక్షం
తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, తమిళనాడు, కర్నాటక
DAIWIK PUBLICATIONS & BROADCASTING PVT. LTD.
www.aksharavijetha.com., epaper.aksharavijetha.com
email : vijethatelugudaily@gmail.com
సబ్ ఎడిటర్లు కావలెను.
ప్రారంభమైన అనతి కాలంలోనే తెలుగు రాష్ట్రల ప్రజల అభిమానాన్ని చురగొంటూ తెలుగు మీడియా రంగంలో దూసుకుపోతున్న విజేత తెలుగు జాతీయ దినపత్రికకు సెంట్రల్ డిస్క్, జిల్లా టాబ్లాయిడ్‌లలో పని చేయుటకు సబ్ ఎడిటర్లు కావలెను.
ఎడిటింగ్ నైపుణ్యంతో పాటూ ఆకర్షణీయంగా పేజీనేషన్ చేయగలగాలి. కోరుకున్న వారికి వర్క్‌ఫ్రం హోమ్ కల్పించబడును.
సంప్రదించుటకు : 7702866885, 9059324231

సంపుటి-4 సంచిక-334 హైదరాబాద్ సంపాదకులు బి. అనిల్ కుమార్ గురువారం 17, జులై 2025 హైదరాబాద్ పేజీ:16 వెల రూ. 6/-




# బనకచర్ల అంశంపై చర్చ ..జరగలేదన్న రేవంత్

**అక్షర విజేత, ఢిల్లీ:**

గతంలో కేసీఆర్ తెలంగాణ హక్కులను ఆంధ్రప్రదేశ్‌కు ధారాదత్తం చేశారని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి విమర్శించారు. బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో జరిగిన పొరపాట్లను సరిదిద్దే ప్రయత్నం చేస్తున్నామని అన్నారు. పెండింగ్‌లో ఉన్న సమస్యల పరిష్కారం కోసమే ఈ సమావేశం జరిగిందని ఆయన తెలిపారు. ఈ సమావేశంలో కేంద్రం ఎవరి పక్షానా మాట్లాడలేదని, కేవలం సమన్వయకర్త పాత్ర మాత్రమే పోషించిందని ఆయన పేర్కొన్నారు. కేంద్ర జలశక్తి శాఖ మంత్రి అధ్యక్షతన ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబుతో ఢిల్లీ లో నేడు జరిగిన సమావేశం అనంతరం తెలంగాణ ముఖ్యమంత్రి మీడియాతో మాట్లాడారు.



# రాష్ట్రంలోనే తెలంగాణ విశ్వవిద్యాలయం అగ్రభాగాన ఉంది

## స్నాతకోత్సవంలో తెలంగాణ గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ

**అక్షర విజేత, నిజామాబాద్ ప్రతినిధి :**

రాష్ట్రం పేరుతో ఏర్పాటు చేసిన తెలంగాణ విశ్వవిద్యాలయానికి రాష్ట్రంలోనే ప్రత్యేక గుర్తింపు ఉందని, ఇందుకు గర్వంగా చెబుతున్నానని తెలంగాణ గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ అన్నారు. నిజామాబాద్ జిల్లాలోని తెలంగాణ విశ్వవిద్యాలయంలో ప్రతిష్టాత్మకమైన రెండవ స్నాకోత్సవం వేడుకలు నిర్వహించారు. ఈ వేడుకలకు ముఖ్య అతిథిగా తెలంగాణ గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ స్నాతకోత్సవాన్ని ఉద్దేశించి ప్రసంగిస్తూ చైతన్యవంతమైన ఈ మట్టిలోని ప్రజల ఆకాంక్షలు, సామర్థ్యాలు విశ్వవిద్యాలయ అభివృద్ధిలో స్ఫూర్తినిస్తున్నాయని పేర్కొన్నారు. ఈ విశ్వవిద్యాలయం సాధించిన విజయాలు, విశేషమైన ప్రగతిపూర్వకమైన సంఘటనలు రాష్ట్రానికే ఆదర్శంగా నిలిచాయన్నారు. 2006లో ఆరు కోర్సులతో ప్రారంభమై నేడు ఏడు విభాగాలలో 24 ఉపవిభాగాలుగా, 31 కోర్సులతో భిక్నూరు, సారంగపూర్ క్యాంపస్లతో సహా ఇక్కడ ప్రధాన క్యాంపస్ లో విద్యా వికాసం చెందడం ఆనందంగా ఉందని తెలిపారు. గడిచిన 19 సంవత్సరాల కాలంలో ఇక్కడి అధికారులు అధ్యాపకులు, విద్యార్థులు పరిశోధకుల ఉమ్మడి కృషి అంకితభావం ప్రతిబింబిస్తుందన్నారు. స్నాతకోత్సవ ఏర్పాట్లు కేవలం విద్యాపరమైన లక్ష్యసాధన మాత్రమే కాదని విశ్వవిద్యాలాయంలో నాణ్యమైన, సాంకేతిక విద్య, ఉపాధి కల్పించే భవిష్యత్ ప్రయాణానికి మార్గాన్ని నిర్దేశిస్తుందన్నారు. 2023 – 24 రాష్ట్ర ఆర్థిక సర్వే ప్రకారం 51 శాతం పట్టభద్రులు దేశానికి నైపుణ్యాల కొరత తీరుస్తూ ఉద్యోగాలు

# విద్యుత్ డిమాండ్‌కు అనుగుణంగా సరఫరా చర్యలు తీసుకోవాలి

## ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క



**అక్షర విజేత, హైదరాబాద్:**

భవిష్యత్ లో ఏర్పడే విద్యుత్ డిమాండ్ ను అధిగమించడానికి అవసరమైన చర్యలు తీసుకోవాలని ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క విద్యుత్ అధికారులను ఆదేశించారు. బుధవారం ఎస్పీడీసీఎల్ లో విద్యుత్ శాఖల ఉన్నతాధికారులతో ఉప ముఖ్యమంత్రి సమీక్ష నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. తెలంగాణ రాష్ట్రం అత్యంత వేగవంతంగా అభివృద్ధి చెందుతుందని అన్నారు. రాష్ట్రంలోని ప్రజలకు అత్యంత నాణ్యమైన కరెంట్ ను రెప్పపాటు కాలంకూడా అంతరాయం లేకుండా ప్రజలకు అందిస్తున్నాం అని చెప్పారు. గత ఏడాది మార్చి 24న 308.45 మిలియన్ యూనిట్ల విద్యుత్ ను సరఫరా చేయగా.. ఈ ఏడాది 18 మార్చిన 335.19 మిలియన్ యూనిట్ల విద్యుత్ ను సరఫరా చేయడం జరిగిందని చెప్పారు. ఇది రాష్ట్ర చరిత్రలో ఇదే అత్యధికం అని అన్నారు.గత ఏడాది మార్చి 8న 15,497 మెగావాట్ల పీక్ డిమాండ్ ఏర్పడగా.. ఈ ఏడాది మార్చి 20న 17,162 మెగావాట్ల పీక్ డిమాండ్ ఏర్పడిందని ఉప ముఖ్యమంత్రి చెప్పారు. సుమారు 2000 మెగావాట్ల అదనపు డిమాండ్ ఏర్పడినప్పటికీ రెప్పపాటు కాలం కూడా విద్యుత్ అంతరాయం లేకుండా సరఫరా చేయగలిగామని తెలిపారు.రాష్ట్రంలో విద్యుత్ పీక్ డిమాండ్ 2024 నుంచి 9.8 శాతం చొప్పున పెరుగుతోందని.. 2034 నాటికి ఇది 33,773 మెగావాట్లకు చేరుకునే అవకాశం ఉందని కేంద్ర సంస్థలు విశ్లేషించినట్టు తెలిపారు. గత ఐదేళ్లుగా రాష్ట్రంలోని ప్రతి జిల్లాలో విద్యుత్ డిమాండ్ గణనీయంగా పెరుగుతోందని చెప్పారు.ఎ



# ఫర్టిలైజర్స్ ఫ్యాక్టరీలో అమ్మోనియా లీకేజీ ఉత్పత్తికి అంతరాయం !

**అక్షర విజేత,ఆదిలాబాద్ :**

రామగుండం ఫర్టిలైజర్స్ ఫ్యాక్టరీలో లో అమ్మోనియా లీకేజీ కలకలం రేపింది. ఈరోజు (బుధవారం) రాత్రి కర్మాగారంలో ఒక్కసారిగా అమ్మోనియా లీకవ్వడంతో అధికారులు అప్రమత్తమయ్యారు. ఎటువంటి ప్రమాదం జరగకుండా ఉత్పత్తిని తాత్కాలికంగా నిలిపివేశారు.అధికారుల సమాచారం ప్రకారం లీకేజీ మరమ్మతులకు కనీసం 15 రోజులు సమయం పట్టే అవకాశం ఉందని తెలిపారు. ఈ కారణంగా కర్మాగారం పూర్తిగా 15 రోజులపాటు మూసివేయనున్నట్లు వెల్లడించారు. మరమ్మతులు పూర్తయిన తర్వాత వీలైనంత త్వరగా ఉత్పత్తిని తిరిగి ప్రారంభించడానికి ఏర్పాట్లు చేస్తున్నట్లు అధికారులు స్పష్టం చేశారు.



# రేవంత్ పాలనలో నిధులు రాహుల్‌కి, నీళ్లు చంద్రబాబుకి

## బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కేటీఆర్.

**అక్షర విజేత, హైదరాబాద్:**

ముసుగు వీడింది, నిజం తేటతెల్లమయ్యిందన్నారు. సీఎం రేవంత్ రెడ్డి 48వ ఢిల్లీ పర్యటన గుట్టురట్టయ్యిందని వ్యంగ్యంగా అన్నారు. నిధులు రాహుల్ గాంధీకి, నీళ్లు చంద్రబాబుకి అని పేర్కొన్నారు. తెలంగాణా వ్యతిరేకిని ముఖ్యమంత్రిగా గెలిపించినందుకు.బూడిద తెలంగాణ ప్రజలకి! అంటూ వ్యంగ్యంగా అన్నారు. న్యూఢిల్లీలో తెలుగు రాష్ట్రాల ముఖమంత్రు సమావేశంపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కేటీఆర్.. తన ఎక్స్ ఖాతా వేదికగా స్పందించారు..

# బనకచర్ల అంశంపై చర్చ ..జరగలేదన్న రేవంత్

ఈ సమావేశంలో బనకచర్ల అంశంపై చర్చ జరగలేదని ఆయన స్పష్టం చేశారు. తెలుగు రాష్ట్రాల మధ్య కృష్ణా, గోదావరి జలాల విషయంలో నెలకొన్న సమస్యలపై చర్చించేందుకు అధికారులు, ఇంజినీర్లతో ఒక కమిటీని ఏర్పాటు చేయాలని నిర్ణయించినట్లు రేవంత్ రెడ్డి వెల్లడించారు. ఆంధ్రప్రదేశ్ నుంచి గోదావరి-బనకచర్ల ప్రాజెక్టును నిర్మిస్తామనే ప్రతిపాదన ఈ సమావేశంలో రాలేదని ఆయన తేల్చి చెప్పారు. అలాంటి ప్రతిపాదనే రానప్పుడు దానిని ఆపాలనే చర్చ కూడా ఉండదని ఆయన వ్యాఖ్యానించారు. ఇది అపెక్స్ కమిటీ సమావేశం కాదని కూడా ఆయన స్పష్టం చేశారు.

**కేంద్రం మధ్యవర్తిత్వమే చేసింది**

ఈ సమావేశంలో కేంద్రం ఎవరి పక్షానా మాట్లాడలేదని స్పష్టం చేశారు. కేవలం సమన్వయకర్తగా మాత్రమే వ్యవహరించిందని వివరించారు. రాష్ట్రాల మధ్య పటిష్టమైన చర్చ జరిగేందుకు కేంద్రం వేదిక మాత్రమేనన్నారు. ఇప్పటికీ పెండింగ్‌లో ఉన్న నీటి సమస్యలపై దృష్టి పెట్టిన సమావేశమిది. భవిష్యత్తులో ఇలాంటి



అంశాలకు శాశ్వత పరిష్కారం చూపాలనే ఉద్దేశంతో ఈ చర్చ జరిగింది. రాష్ట్రాల మధ్య సమన్వయం పెరగాలనేదే దీని ప్రధాన ఉద్దేశమని రేవంత్ చెప్పారు.

## గవర్నర్ చేతుల మీదుగా ఎంబీఏ గోల్డ్ మెడల్ అందుకున్న రష్మి




**అక్షర విజేత, నిజామాబాద్ ప్రతినిధి :**

తెలంగాణ యూనివర్శిటీలో బుధవారం పట్టభద్రుల మహాసభ (కన్వొకేషన్) లో ఎంబీఏ విభాగంలో ఉత్తమ విద్యార్థిగా ఎంపికైన రష్మి తిగలపల్లిని అభినందించి గోల్డ్ మెడల్ తెలంగాణ రాష్ట్ర గవర్నర్ తెలంగాణ యూనివర్శిటీ ఛాన్సలర్, జిష్ణు దేవ్ వర్మ అందజేశారు. రష్మీ ఈ అవార్డును సాధించడంపై యూనివర్శిటీ అధ్యాపక వర్గం, స్నేహితులు, కుటుంబ సభ్యులు ఆమెను అభినందించారు. ఆమె నిరంతర శ్రమ, అంకితభావం, ప్రతిభకు ఇది నిలువెత్తు గుర్తింపుగా నిలిచిందని వారు పేర్కొన్నారు. ఈ అవకాశాన్ని పురస్కరించుకుని రశ్మి మాట్లాడుతూ, "ఇది నా జీవితంలో ఒక ముఖ్య ఘట్టం. నాకు మార్గనిర్దేశనం చేసిన ఉపాధ్యాయులకు, నా కుటుంబానికి హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేస్తున్నాను" అని భావోద్వేగంగా స్పందించారు. తిగలపల్లి, టీ. లత - టీ.అనిల్ కుమార్ దంపతుల రెండవ కుమార్తె అయిన రశ్మి. ఆమె తల్లి టీ.లత ఒక ప్రైవేట్ పాఠశాలలో హెచ్‌ఆర్ డైరెక్టర్‌గా బాధ్యతలు నిర్వర్తిస్తున్నారు. తండ్రి టీ. అనిల్ కుమార్ ఇటీవలే పాలిటెక్నిక్ కళాశాలలో లెక్చరర్‌గా రిటైర్ అయ్యారు. విద్యకు ప్రాధాన్యం ఇచ్చే కుటుంబంలో పెరిగిన రశ్మికి ఇది తగిన గుర్తింపు అని పలువురు కొనియాడారు. ఈ అవార్డు ఆమె భవిష్యత్ కెరీర్‌కు మార్గదర్శకంగా నిలిచే అవకాశం ఉన్నదని విద్యావేత్తలు అభిప్రాయపడ్డారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ యూనివర్సిటీ ప్రతినిధులు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



## నేటి బాలలే రేపటి భావి భారత పౌరులుగా ఎదిగి సమాజాభివృద్ధికి నాయకత్వ లక్షణాలు అలవర్చుకోవాలి ఎంఎల్ఏ రేవూరి

**అక్షర విజేత, ఆత్మకూరు/ హన్మకొండ**




బుధవారం ఆత్మకూరు మండల కేంద్రంలోని సెయింట్ తెరిసా పాఠశాలలో నిర్వహించిన విద్యార్థి నాయకుల నియామక కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పరకాల శాసనసభ్యులు రేవూరి ప్రకాశ్ రెడ్డి పాల్గొన్నారు. అనంతరం జ్యోతి ప్రజలను చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ...విద్యార్థి దశలోనే నాయకత్వ లక్షణాలను అలవర్చుకోవడం వల్ల భవిష్యత్తులో వ్యక్తిగత మరియు వృత్తిపరమైన జీవితంలో ఎన్నో ప్రయోజనాలు పొందవచ్చు అని అన్నారు. విద్యార్థి నాయకులు పాఠశాల నియమాలు విలువలు పాటిస్తూ తమ బాధ్యతలు నిర్వహించాలన్నారు. నాయకత్వం కేవలం రాజకీయ రంగానికే పరిమితం కాదని, అన్ని రంగాల్లో నాయకత్వ లక్షణం వ్యక్తి ఎదుగుదలకు దోహద పడుతుందన్నారు. విద్యార్థులు ఉన్నతమైన లక్ష్యాలను ఎంచుకొని, తల్లిదండ్రుల యొక్క కలలను సహకారం చేయాలన్నారు. విద్యార్థుల్లో నాయకత్వ లక్షణాలు ఉన్నప్పుడే వారు భవిష్యత్తులో అన్ని ఒడిదొడుకులను ఎదుర్కొని ధైర్యంగా నిలబడగలరన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఉపాధ్యాయులు విద్యార్థిని విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## మా ఆసుపత్రిని బాగు చేయండి సారు...!

**వెంటనే వంద పడకల ఆసుపత్రిని నిర్మించి తగిన వైద్య సౌకర్యాలను కల్పించే విధంగా చర్యలు చేపట్టాలి.**
**ఇబ్రహీంపట్నం బిజెపి మున్సిపల్ ముత్యాల మహేందర్ అధ్యక్షులు.**



**అక్షర విజేత, ఇబ్రహీంపట్నం :-**

ఇబ్రహీంపట్నం ప్రభుత్వ ఆసుపత్రిలో వైద్యులు, సిబ్బంది అందుబాటులో లేకపోవడం వల్ల పరిసర గ్రామాల ప్రజలు ప్రైవేటు ఆసుపత్రిలో వైద్యం చేయించుకోలేని పరిస్థితులలో తీవ్రమైన ఇబ్బందులు గురవుతున్నారని ఆసుపత్రిలో వైద్యుల, సిబ్బంది కొరత గురించి, గతంలో ఇచ్చిన 100 పడకల ఆసుపత్రి నిర్మాణా హామీ ప్రకారం వెంటనే వంద పడకల ఆసుపత్రిని నిర్మించి తగిన వైద్య సౌకర్యాలను కల్పించే విధంగా చర్యలు చేపట్టాలని బిజేపీ మున్సిపల్ అధ్యక్షులు ముత్యాల మహేందర్ ఆధ్వర్యంలో తెలంగాణ వైద్య విధాన పరిషత్ కమిషనర్ డాక్టర్ అజయ్ కుమార్ ని బుధవారం కలిసి వెంటనే ఇబ్రహీంపట్నం సి.హెచ్.సి నందు 24/7 వైద్యులు, సిబ్బంది అందుబాటులో ఉండేలా తగిన చర్యలు తీసుకోవాలని, వాగ్దానం చేసిన 100 పడకల ఆసుపత్రి నిర్మాణం చేపట్టి త్వరితగతిన పూర్తి చేయడానికి చర్యలు తీసుకోవాలి. తాత్కాలికంగా అయినా అత్యవసర వైద్య సేవలు అందించే ప్రత్యేక బృందాన్ని నియమించేటట్టు తగిన చర్యలు తీసుకుంటారని వినతి పత్రం అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో బిజెపి రంగారెడ్డి జిల్లా కౌన్సిల్ మెంబర్ ఆడెపు రాఘవేంద్రస్వామి, బీజేవైఎం రంగారెడ్డి జిల్లా కార్యదర్శి విజయ్ కుమార్ రజక్, బీజేవైఎం జిల్లా కార్యవర్గ సభ్యులు ముత్యాల అనిల్, బీజేవైఎం మున్సిపల్ ప్రధాన కార్యదర్శి ఆకుల సంతోష్ తదితరులు పాల్గొన్నారు.

## చండీ యాగం పూర్ణాహుతి కి హైద్రాబాద్ తరలి వెళ్లి న పేట అర్చకులు



**అక్షర విజేత, పెద్ద శంకరంపేట్:**

తెలంగాణ రాష్ట్ర ధూప దీప నైవేద్య అర్చక సంఘం ఆధ్వర్యం లో అధ్యక్షులు శ్రీ దౌలతాబాద్. వాసుదేవ శర్మ సారథ్యం లో మెదక్ జిల్లా అధ్యక్షులు శ్రీ. శలాక. రాజేశ్వర్ శర్మ పిలుపు మేరకు హైద్రాబాద్ కాచిగూడ తులజభవన్ ధర్మ శాల లో లోక కళ్యాణార్థం 108 ఋత్విక్కుల తో పంచ కుండాత్మక మహా చండీ యాగం మరియు కుబేర పాశుపత హోమం నిర్వహిస్తున్న సందర్భంగా యాగ సందర్శనార్థం పెద్ద శంకరం పేట చెందిన అర్చకులు రాష్ట్ర ఉపాధ్యక్షులు శ్రీ.గుడి. చంద్రశేఖర్. ఆర్.కృష్ణ శర్మ, గుడి. సంతోష్ కుమార్, కొక్కొండ.గిరిధర్. గుడి. రామన్న. మంతా. సంగమేశ్వర , రాజ్ కుమార్ తదితరులు తరలి వెళ్లారు...

ఈ సందర్భంగా గుడి. చంద్రశేఖర్ మాట్లాడుతూ... సస్యానుకూల వర్షముల చేత రాష్ట్రం సుభిక్షంగా ఉండాలని లోక కళ్యాణార్థం ఈ యాగం నిర్వహిస్తున్నామని ఇట్టి మహా చండీ యాగాన్ని రాష్ట్ర దేవాదాయ ధర్మాదాయ శాఖ మంత్రివర్యులు శ్రీమతి. కొండా. సురేఖ గారు జ్యోతి ప్రజ్వలన తో ప్రారంభం చేసి 3 రోజుల పాటు వేలాది మంది భక్తుల సమక్షంలో నిర్వహించి నేడు యాగ సమాప్తి మహా పూర్ణాహుతి నిర్వహిస్తున్నామని తెలిపినారు.

## రాష్ట్రంలోనే తెలంగాణ విశ్వవిద్యాలయం అగ్రభాగాన ఉంది

పొందుతున్నారన్నారు. ఈ విశ్వవిద్యాలయం అనేకమైన, ఆశాజనకమైనటువంటి పారిశ్రామిక విద్యాపరమైన సంబంధాలతో ముందుకు పోవడం స్వాగతించాల్సిందన్నారు. ఈ సందర్భంగా సర్వేపల్లి రాధాకృష్ణ చెప్పినట్లు విద్య యొక్క అంతిమ లక్ష్యం సృజనాత్మకమైన మానవుని తయారు చేయడంతో పాటు , ప్రకృతి వైపరీత్యాలను ఎదుర్కొంటూ చారిత్రాత్మకమైన అభివృద్ధిని స్పృశించడం అని పేర్కొన్నారు. ఈ సందర్భంగా కొఠారి కమిషన్ లో చెప్పినట్లుగా దేశ భవిష్యత్తు తరగతి గదిలోనే తీర్చిదిద్ద పడుతుందనేది విశ్వవిద్యాలయ విజయాలు రుజువు చేస్తున్నాయన్నారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా హాజరైన భారత రసాయన శాస్త్ర సాంకేతిక సంస్థ మాజీ డైరెక్టర్ ఆచార్య శ్రీవారి చంద్రశేఖర్ మాట్లాడుతూ విశ్వవిద్యాలయం నుండి బయటకు వెళ్లిన ప్రతి విద్యార్థికి ఆందోళనతో పాటు అవకాశాలు కనిపిస్తాయి అన్నారు. ఆందోళన చెందకుండా అవకాశాల వైపు పరిగెత్తాలి అన్నారు. వర్తమాన కాలంలో అనేక అవకాశాలతో విద్యార్థులు తమ నైపుణ్యాలను, కౌశలాలను, అభిరుచులను ఉపయోగించుకొని అనేక రకాలుగా స్థిరపడే అవకాశం ఉందన్నారు. వారి వారి శక్తి సామర్థ్యాల మేరకు, అభిరుచి మేరకు కొందరు పరిశోధకులుగా మరికొందరు పారిశ్రామికవేత్తలుగా వ్యవస్థాపకులుగా ప్రజాసేవకులుగా విద్యావేత్తలుగా ఉన్నత ఉన్నతంగా స్థిరపడుతున్నరన్నారు. విద్యార్థులు ముఖ్యంగా గుర్తుంచుకోవాల్సింది జీవితమనేది పందెం లాంటిది కాదని ఇది ఒక ప్రయాణం మాత్రమేనని గుర్తు చేసినారు. ఈ ప్రయాణానికి సమయస్ఫూర్తి లోతైన అధ్యయనం తో పాటు తీసుకునే నిర్ణయాలు మీద భవిష్యత్ నిర్ణయం జరుగుతుందని తెలిపారు. వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ ఈ యాదగిరిరావు మాట్లాడుతూ విశ్వవిద్యాలయంలో కొనసాగుతున్న కోర్సుల వివరాలతో పాటు అవస్థాపన సౌకర్యాలను సమగ్రంగా తెలియజేశారు. విశ్వవిద్యాలయంలో సమీప భవిష్యత్తులో ఇంజనీరింగ్, ఫార్మసీ కళాశాల ఏర్పాటుకు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. పరిపాలనా భవనము 500 మంది విద్యార్థినిలకు అన్ని రకాల వసతులు ఉండే విధమైన బాలికల హాస్టల్ ను, వెయ్యి మంది కెపాసిటీతో ఉండే ఆడిటోరియం అన్ని హంగులతో క్రీడా మైదానం అభివృద్ధి లాంటి భవిష్యత్ ప్రణాళికలను తెలియజేశారు. విశ్వవిద్యాలయం విస్తరణలో భాగంగా విశ్వవిద్యాలయ పరిధిని నిజామాబాద్, కామారెడ్డి, ఆదిలాబాద్, నిర్మల్ జిల్లాలకు విస్తరించే కృషి చేస్తానన్నారు. ఈ విశ్వవిద్యాలయ మౌలికమైన అభివృద్ధి, ప్రజా ప్రతినిధులతో పాటు, బోధన బోధనేతర సిబ్బంది కృషి మీదనే ఆధారపడుతుందని తెలియజేశారు. ఈ స్నాతకోత్సవంలో 15 విభాగాలలో 2014 నుండి 2023 వరకు 132మంది విద్యార్థులకు బంగారు పతకాలు అందించగా,156 మంది పరిశోధకులకు డాక్టరేట్ పట్టాలిచ్చామన్నారు. ఈ స్నాతకోత్సవంలో డీన్స్ ప్రొఫెసర్ గంటా చంద్రశేఖర్, ప్రొఫెసర్ అపర్ణ, ప్రొఫెసర్ రాంబాబు, ప్రొఫెసర్ లావణ్య, ప్రొఫెసర్ శ్రీనివాసులు, ప్రిన్సిపల్ డాక్టర్ ప్రవీణ్ మామిడాల, ప్రొఫెసర్ హారతి, ప్రొఫెసర్ నాగరాజు, ప్రొఫెసర్ కనకయ్య, ప్రొఫెసర్ విద్యావర్ధిని, ప్రో అరుణ ప్రొఫెసర్ నాగరాజు పాత, పి ఆర్వో డైరెక్టర్ డా. ఏ పున్నయ్య లతో పాటు బోధన బోధనేతర సిబ్బంది పాల్గొన్నారు.

## విద్యుత్ డిమాండ్‌కు అనుగుణంగా సరఫరా చర్యలు తీసుకోవాలి

పెరుగుతున్న విద్యుత్ అవసరాలు, అంచనాల నేపథ్యంలో ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు రాకుండా తగిన చర్యలు తీసుకోవాలని అధికారులకు ఉప ముఖ్యమంత్రి సూచించారు. విద్యుత్ సరఫరాలో ఇబ్బందులు తలెత్తకుండా కొత్త సబ్ స్టేషన్లను నిర్మించాలని అధికారులను ఆదేశారు. కొత్త సబ్ స్టేషన్ నిర్మిస్తున్న ప్రాంతంలో భూమి కోల్పోయిన వారికి ఉద్యోగావకాశాలు కల్పించే విషయంపై దృష్టి సారించాలని ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క అధికారులకు సూచన చేశారు. ఇదిలా ఉండగా ఫాస్టెస్ట్ గ్రోయింగ్ సిటీగా పేరొందిన హైదరాబాద్ మహానగరంలో అండర్ గ్రౌండ్ ఎలక్ట్రిసిటీ కేబుల్స్ నిర్మాణం కొరకు పూర్తిస్థాయిలో డీపీఆర్ సిద్ధం చేయాలని అధికారులను ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క ఆదేశించారు. పెరుగుతున్న విద్యుత్ డిమాండ్, ట్రాన్స్ఫార్మర్ల ఏర్పాటుకు స్థలం కొరత నేపథ్యంలో ప్రస్తుతం ఉన్న 12.5 మిలియన్ యూనిట్ల ట్రాన్స్ఫార్మర్ల స్థానంలో 16 మిలియన్ యూనిట్ల పవర్ ట్రాన్స్ఫార్మర్ల ఏర్పాటు ప్రక్రియను వేగవంతం చేయాలని అధికారులను ఆదేశించారు. రెన్యూవబుల్ ఎనర్జీపై పూర్తిగా దృష్టి సారించాలని అందుకు అనుగుణంగా చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. సమావేశంలో విద్యుత్ శాఖ ప్రిన్సిపల్ సెక్రెటరీ నవీన్ మిట్టల్, ట్రాన్స్ కో సీఎండీ కృష్ణ భాస్కర్, జెన్కో సిఎండి హరీష్, ఎస్పీడీసీఎల్ సిఎండి ముషారఫ్ ఫారుకి, ఎన్పీడీసీఎల్ సిఎండి వరుణ్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## రేవంత్ పాలనలో నిధులు రాహుల్‌కి, నీళ్లు చంద్రబాబుకి

బనకచర్ల గురించి చర్చే రాలేదని బుకాయించి. గురుదక్షిణగా గోదావరి జలాలను అప్పచెప్పడం కోసమా నువ్వు గద్దెనెక్కింది? అంటూ సీఎం రేవంత్ రెడ్డిని కేటీఆర్ సూటిగా ప్రశ్నించారు. జై తెలంగాణ అనడానికి ఉన్న సిగ్గు. నాలుగు కోట్ల తెలంగాణ ప్రజల హక్కులను చంద్రబాబుకి ధారపోయడానికి మాత్రం లేదా? అంటూ సీఎం రేవంత్ రెడ్డిని నిలదీశారు. కోవర్టులు ఎవరో, తెలంగాణ కోసం కొట్లాడిన వారు ఎవరో%8%ఈ రోజుతో తేలిపోయిందని స్పష్టం చేశారు.

నీ గురువుపై విశ్వాసం చూపించడానికి.. తెలంగాణ విధ్వంసం కావలసిందేనా? అంటూ ఆవేదన వ్యక్తం చేశారు. ఇంకెందుకు రెండు రాష్ట్రాలు, ఇద్దరు ముఖ్యమంత్రులు? నిన్ను ఎన్నుకున్న పాపానికి.. చెరిపేయి సరిహద్దులు! అంటూ సీఎం రేవంత్ రెడ్డికి సూచించారు. తెలంగాణా మీద నీ అక్కసు చల్లారుతుందేమో! జై తెలంగాణా అనాల్సిన బాధ నీకు తప్పుతుందేమో!.. ఒక్క మాట గుర్తు పెట్టుకో.. ఒక్క బొట్టు నీరు అక్రమంగా అప్పజెప్పినా, మరో పోరాటం చూస్తావంటూ రేవంత్ రెడ్డికి వార్నింగ్ ఇచ్చారు. ప్రాంతేతరుడు మోసం చేస్తే తరిమి, తరిమి కొడతాం! ప్రాంతం వాడు మోసం చేస్తే ఇక్కడే పాతి పెడతాం! తెలంగాణను పీక్కుతింటున్న రాబందుల పని తప్పకపడతామని కేటీఆర్ హెచ్చరించారు.

## గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ కు ఘన స్వాగతం పలికిన అర్బన్ ఎమ్మెల్యే ధన్ పాల్

**అక్షర విజేత, నిజామాబాద్ ప్రతినిధి :**



తెలంగాణ రాష్ట్ర గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ డిచ్ పల్లిలోని తెలంగాణ యూనివర్సిటీ స్నాతకోత్సవ వేడుకలలో పాల్గొనేందుకు నిజామాబాదుకు విచ్చేసిన సందర్భంగా, నిజామాబాదు అర్బన్ శాసనసభ్యులు ధన్ పాల్ సూర్యనారాయణ గవర్నర్ కు పుష్పగుచ్ఛంతో ఆత్మీయంగా స్వాగతం పలకడం జరిగింది. ఈ సందర్భంగా గవర్నర్ జిల్లాలో జరుగుతున్న అభివృద్ధి కార్యక్రమాలపై కలెక్టర్ కార్యాలయంలో సమీక్ష నిర్వహించారు. అధికారులతో సమావేశమై ప్రజా సంక్షేమం, మౌలిక సదుపాయాల అభివృద్ధి, శాంతి భద్రతల అంశాలపై సుదీర్ఘ చర్చ జరిపారు. గవర్నర్ పర్యటనకు హాజరైన అర్బన్ శాసనసభ్యుడు ధన్ పాల్ సూర్యనారాయణ మాట్లాడుతూ గవర్నర్ పర్యటన నిజామాబాదుకు ఎంతో గౌరవ కారణమని, ఇది జిల్లా అభివృద్ధికి ఎంతగానో దోహదం చేస్తుందని విశ్వసిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్, పోలీస్ ఉన్నతాధికారులు, ప్రజాప్రతినిధులు, స్థానిక ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని గవర్నర్ కు ఘన స్వాగతం పలికారు.

# జిల్లాలోని అన్ని ప్రభుత్వ పాఠశాలలకు త్వరలో గ్యాస్ కనెక్షన్లు

**విద్యార్థుల సంఖ్యకనుగుణంగా డెస్క్ బెంచీలు ఏర్పాటు చేయాలి...**
**మారుపాకలోని ప్రభుత్వ స్కూళ్లలో కలెక్టర్ ఆకస్మిక తనిఖీ...**
**సైన్స్, సోషల్, మ్యాథ్స్ పాఠాలు బోధన...**
**ఉపాధి హామీ కింద ప్రహరీ నిర్మించాలి...**
**అంగన్వాడి భవనం వాటర్ లీకేజీ లేకుండా వెంటనే బాగు చేయించాలి...**
**కలెక్టర్ సందీప్ కుమార్ ఝా...**






**అక్షర విజేత, వేములవాడ / రాజన్న సిరిసిల్ల ప్రతినిధి :**

జిల్లాలోని అన్ని ప్రభుత్వ పాఠశాలలకు త్వరలో గ్యాస్ కనెక్షన్లు అందుబాటులోకి రానున్నట్లు కలెక్టర్ సందీప్ కుమార్ ఝా తెలిపారు. వేములవాడ అర్బన్ మండలం మారుపాక గ్రామంలోని అంగన్వాడి, ప్రీప్రైమరీ, ప్రైమరీ, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను బుధవారం ఉదయం కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా పాఠశాల ఆవరణ అపరిశుభ్రంగా ఉండటాన్ని గమనించి శుభ్రం చేయించాలని పంచాయత్ సెక్రటరీ, పాఠశాల ప్రధానోపాధ్యాయులను ఆదేశించారు. పాఠశాలల్లో విద్యార్థుల సంఖ్య చాలా తక్కువగా ఉండడంపై అసహనం వ్యక్తం చేశారు. బడిబాట కార్యక్రమంలో ఏమి చేశారని ప్రశ్నించారు. ప్రైమరీ స్కూల్లోని తరగతి గదిలో విద్యార్థుల బెంచీలు సరైన క్రమంలో ఏర్పాటు చేసి వారికి వీలైనంత సువిశాల గదిని కేటాయించాలని, రంగులు వేయించాలని సూచించారు.

**ఉపాధి హామీ కింద ప్రహరీ గోడ నిర్మించాలి..**

ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు డెస్క్ బెంచీలు లేకపోవడం గమనించి వెంటనే ఇతర పాఠశాలల్లో అధికంగా ఉన్న వాటిని ఇక్కడికి వెంటనే తెప్పించి, ఏర్పాటు చేయాలని సూచించారు. పాఠశాలకు సరైన ప్రహరీ ఉపాధి హామీ కింద నిర్మించాలని అధికారులను ఆదేశించారు.

**సైన్స్, సోషల్, మ్యాథ్స్ పాఠాలు బోధన..**

విద్యాలయంలోని 8,9,10 విద్యార్థులకు సైన్స్, సోషల్ మ్యాథ్స్ పాఠాలు బోధించారు. విద్యార్థులను ప్రశ్నలడిగి సమాధానాలు రాబట్టారు. విద్యార్థులకు సరైన విధంగా విద్యాబోధన చేయవలసిందిగా ఉపాధ్యాయులకు ఆదేశించారు.అంగన్వాడి భవనం వాటర్ లీకేజీ లేకుండా వెంటనే బాగు చేయించాలి.

అంగన్వాడీ కేంద్రంలోని పిల్లల బరువును చెక్ చేశారు. పాఠశాల పరిసరాలు మొత్తం కలియతిరిగి పరిశుభ్రంగా లేకపోవడం గమనించి వెంటనే శుభ్రం చేయించాలని పేర్కొన్నారు. అంగన్వాడి భవనం వాటర్ లీకేజీ లేకుండా వెంటనే బాగు చేయించాలని ఆదేశించారు. విద్యార్థులకు అందిస్తున్న మధ్యాహ్న భోజన పథకాన్ని వంటగదిని ఆహార పదార్థాల నాణ్యతను పరిశీలించారు.

# నేదునూరు గ్రామం లో ప్రజా ప్రభుత్వం ప్రజల పాలన ప్రభుత్వం కాంగ్రెస్ పార్టీ



**అక్షరవిజేత మహేశ్వరం**

ఇచ్చిన మాట ప్రకారం గ్రామం లో ఇప్పటికే 111 ఇంద్రమ్మ ఇండ్లు మంజూరు అవగా ఇంకా కొత్తగా 57 మందికి నిజమైన పేదవాళ్లకు ఇంద్రమ్మ ఇండ్లు మంజూరు ప్రోసిడింగ్ పత్రాలు ఇవ్వడం జరిగింది. ప్రతి పేదవాళ్లకు గూడు లేని వారికి ఇందిరమ్మ ఇండ్లు ఇవ్వడమే కాంగ్రెస్ ప్రభుత్వం లక్ష్యం. త్వరలోనే ఇంకా ఇంద్రమ్మ ఇండ్లు, కొత్త రేషన్ కార్డులు మంజూరు అవుతాయి.అలాగే ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులకు బేస్మెంట్ బిల్లులు మంజూరు అయినందుకువీటికి సహకరించిన మహేశ్వరం నియోజకవర్గం ఇంచార్జ్ కిచ్చన్నగారి లక్ష్మా రెడ్డి,కి ధన్యవాదములు తెలుపుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి వర్యులు శ్రీ ఏనుముల రేవంత్ రెడ్డి,కి పాలాభిషేకం చేసారు. ఈ కార్యక్రమం లో గ్రామ కార్యదర్శి రాజేష్ గౌడ్,మహేశ్వరం మార్కెట్ కమిటీ డైరెక్టర్ అంకగాళ్ల పుష్ప దర్శన్, సింగిల్ విండో డైరెక్టర్ సాదా పాండురంగారెడ్డి, కందుకూరు మండల్ మాజీ వైస్ ఎంపీపీ గంగుల శమంత ప్రభాకర్ రెడ్డి, కందుకూరు మండల్ ఇందిరమ్మ కమిటీ కోఆర్డినేటర్ యండి అఫ్జల్ బేగ్, చెన్నకేశవుల గుడి ఆలయం చైర్మన్ రూపు చందర్, గ్రామ అధ్యక్షులు బొర్ర సురేష్, కాంగ్రెస్ సీనియర్ నాయకులు ఇంద్రకంటి రాకేష్ గౌడ్, మాధవరెడ్డి,వరికుప్పల బాబు,అంకగల్ల సంజీవ, మల్దేవి శ్రీశైలం, వరికుప్పల రవి,ఎర్ర నరసింహ, ఎగిరిశెట్టి శంకర్,ఇందిరమ్మ కమిటీ డైరెక్టర్లు అంకగల్ల బాలయ్య, నీరటి నాగరాజు, గంగుల సంజీవరెడ్డి, వి మంజుల, గడిగే మంగమ్మ, యూత్ అధ్యక్షులు శివశంకర్, బైకం లోకేష్,బీసీ సెల్ అధ్యక్షులు బోయ భాస్కర్,కే మహేష్, ఎన్ శ్రీహరి,ఎన్ శ్రీరాములు, ఏ పాండు,ఎర్ర యాదయ్య,ఏ వెంకటయ్య, మల్ల గల రాజు, మల్ల గల శ్రీశైలం, సాటు రాములు,రంగని నరసింహ, గుజ్జ శివారెడ్డి, దామోదర్, కృష్ణ గౌడ్,రంగని భూమయ్య,మరియు ఇంద్రమ్మ ఇండ్లు లబ్ధిదారులు, మహిళలు గ్రామ పంచాయతీ సిబ్బంది పుణ్యమూర్తి మహేందర్, ఎగిరిశెట్టి యాదయ్య, నాగని యాదయ్య,మిద్దె నర్సింహా,ప్రజలు కాంగ్రెస్ కార్యకర్తలు, నాయకులు,కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# మహిళామణులు ఆర్థికంగా బలపడేందుకు.. స్వయం సమృద్ధి సాధించేందుకు రాష్ట్ర ప్రభుత్వం కృషి

**8552 ఎస్ హెచ్ జీ లకు రూ.12 కోట్లు...**
**ఇందిరా మహిళా శక్తి కింద**
**ఎస్‌హెచ్‌జీ రుణాలకు రాష్ట్ర ప్రభుత్వం వడ్డీ తిరిగి చెల్లింపు...**
**17 వ తేదీ నుంచి పంపిణీకి అధికార యంత్రాంగం ఏర్పాట్లు...**
**మహిళా సంఘాల సభ్యుల హర్షం...**
**ప్రజా ప్రభుత్వానికి కృతజ్ఞతలు...**





**అక్షర విజేత, రాజన్న సిరిసిల్ల ప్రతినిధి :**

మహిళామణులు ఆర్థికంగా బలపడేందుకు... స్వయం సమృద్ధి సాధించేందుకు జిల్లాలోని స్వయం సహాయక మహిళా సంఘాలు (ఎస్ హెచ్ జీ) లు ఇందిరా మహిళా శక్తి కింద తీసుకున్న రుణాలకు రాష్ట్ర ప్రభుత్వం వడ్డీ తిరిగి చెల్లించేందుకు అన్ని ఏర్పాట్లు చేస్తున్నది. 2024 - 2025 ఆర్థిక సంవత్సరం ఏప్రిల్ నుంచి సెప్టెంబర్ మధ్య కాలంలో రుణాలు తీసుకొని, సకాలంలో చెల్లించిన జిల్లాలోని 8552 ఎస్ హెచ్ జీ) లకు దాదాపు రూ.12 కోట్ల వడ్డీ డబ్బులు పంపిణీ చేయనున్నది.

**ఈ నెల 17 వ తేదీ నుంచి పంపిణీకి ఏర్పాట్లు..**

జిల్లాలోని 8552 స్వయం సహాయక మహిళా సంఘాలు (ఎస్ హెచ్ జీ) లకు ఈ నెల 17 వ తేదీన వేములవాడ నియోజకవర్గంలో, ఈ నెల 18 వ తేదీన సిరిసిల్ల నియోజకవర్గంలో పంపిణీ చేసేందుకు అధికారులు అన్ని ఏర్పాట్లు చేస్తున్నారు.

**నాలుగు నియోజకవర్గాల పరిధిలో..**

వేములవాడ నియోజకవర్గం పరిధిలోని వేములవాడ అర్బన్ మండలంలోని 365 ఎస్ హెచ్ జీ లకు రూ. 46.84 లక్షలు, వేములవాడ రూరల్ మండలంలోని 442 ఎస్ హెచ్ జీ లకు రూ. 58.81 లక్షలు, చందుర్తి మండలంలోని 613 ఎస్ హెచ్ జీ లకు రూ. 82.50 లక్షలు, రుద్రంగి మండలంలోని 325 ఎస్ హెచ్ జీలకు రూ. 41.61 లక్షలు, కోనరావుపేట మండలంలోని 910 ఎస్ హెచ్ జీ లకు రూ. 113.32 లక్షలు, మొత్తం 2655 ఎస్ హెచ్ జీ లకు రూ. 3 కోట్ల 43 లక్షల వడ్డీ రానున్నది. సిరిసిల్ల నియోజకవర్గంలోని తంగళ్ళపల్లి మండలంలోని 926 ఎస్ హెచ్ జీ లకు రూ. 124.40 లక్షలు, గంభీరావుపేట మండలంలోని 1004 ఎస్ హెచ్ జీ లకు రూ.141.34 లక్షలు, ముస్తాబాద్ మండలంలోని 1018 ఎస్ హెచ్ జీ లకు రూ. 138.68 లక్షలు, వీర్నపల్లి మండలంలోని 280 ఎస్ హెచ్ జీ లకు రూ.34.76 లక్షలు, ఎల్లారెడ్డిపేట మండలంలోని 1022 ఎస్ హెచ్ జీ లకు రూ.150.85 లక్షలు, మొత్తం 4250 ఎస్ హెచ్ జీ లకు రూ. 5 కోట్ల 90 లక్షల వడ్డీ రానున్నది. చొప్పదండి నియోజకవర్గంలోని బోయినపల్లి మండలంలోని 696 ఎస్ హెచ్ జీ లకు రూ. 98.90 లక్షలు, మానకొండూరు నియోజకవర్గంలోని 951 ఎస్ హెచ్ జీ లకు రూ.145. 51 లక్షల వడ్డీ రానున్నది.

**మహిళా సంఘాల సభ్యుల్లో హర్షం..**

జిల్లాలోని నాలుగు నియోజకవర్గాల్లో కలిపి మొత్తం 8552 ఎస్ హెచ్ జీ లకు రూ. 11 కోట్ల 77 లక్షల 52 వేల వడ్డీ తిరిగి చెల్లించేందుకు జిల్లా అధికారులు అన్ని ఏర్పాట్లు చేస్తున్నారు. తాము తీసుకున్న రుణాలకు రాష్ట్ర ప్రభుత్వం వడ్డీ తిరిగి చెల్లించనుండడంతో మహిళా సంఘాల సభ్యుల్లో హర్షం వ్యక్తం అవుతుంది. ప్రజా ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలుపుతున్నారు.

# అక్రమ సంబంధంతోనే యువకుని హత్య

**హత్య వివరాలు వెల్లడించిన ఎస్సై మోహన్ రెడ్డి**



**అక్షర విజేత బిచ్కుంద**

కామారెడ్డి జిల్లా బిచ్కుంద మండల కేంద్రంలో బుధవారం హత్య కలకలం రేపింది. ఎస్సై మోహన్ రెడ్డి వివరాల ప్రకారం ఉదయం 6:00 లకు పెద్దదేవడ గ్రామానికి చెందిన కాశీనాథ్ హైదరాబాద్ నుండి వచ్చి బిచ్కుంద మండల కేంద్రానికి చెందిన అడికె రమేష్ వద్దకు వెళ్లి ఉదయం 6 గంటలకు రమేష్ ఇంటి నుండి బయటకు రాగానే కాశీనాథ్ తన చేతిలో ఉన్న కత్తితో రమేష్ తల పైన, వీపులో నరికినాడు రమేష్ అక్కడికక్కడే కుప్పకూలి చనిపోయినాడు. ఇంటి యజమాని మారుతి పటేల్ మృతుడి తల్లి అయిన అడికె గంగమనీ కి తెలియజేయగా, గంగమ్మ వచ్చి సంఘటన స్థలం వద్దకు చూడగా తన కొడుకు రక్తం మడుగులో చనిపోయి ఉన్నాడు. తన కొడుకు చావుకి కారణం కాశీనాథ్ అని తెలిపినది. కాశీనాథ్ భార్య శ్యామలకు మరియు రమేష్ కి అక్రమ సంబంధం ఉన్నదని ఆ కారణంతోనే కాశీనాథ్ తన కొడుకుని చంపినాడని గంగమని ఫిర్యాదుగా కేసు నమోదు చేసి విచారణ చేపట్టడం జరిగింది.

# ఖిలాషాపూర్‌లో రోడ్డుపై పసికందు కలకలం



**అక్షర విజేత: రఘునథపల్లి:**

మండలంలోని ఖిలాషాపురం గ్రామంలో రోడ్డు పై పసికందు కలకలం రేపిన సంఘటనచోటుచేసుకుంది.తెల్లవారు జామున పసిపాప ఏడుపు వినిపిస్తుండటంతో లేసి చూసిన గ్రామస్తులు..అప్పుడే పుట్టిన మగ శిశువు ను గుర్తించిన స్తానికులు.పోలీసులకు సమాచారం అందించరు.గ్రామస్తులు ఇది స్థానికుల పనే అని అనుమానలు వ్యక్తం చేస్తున్నారు.ఆ పసికందును పడేసేందుకు వెళుతుండగా నిద్రలోంచి లేచి ఏడ్చిన పసి కందు..దీంతో రోడ్డు పై వదిలేసి వారు పారిపోయినట్లు గ్రామస్థులు భావిస్తున్నరు.

రఘునాథపల్లి ఎస్సై దూది మెట్ల నరేష్ యాదవ్ అక్కడికి చేసుకుని శిసువును అస్పత్రికి తరలించి విచారణ జరుపుచున్నారు.

# ప్రతి ఇంటికి సంక్షేమ పథకాలు అందించడమే ప్రజా ప్రభుత్వ లక్ష్యం

**అక్షర విజేత,చొప్పదండి**

పల్లె పల్లెకు కాంగ్రెస్ జెండా - సబ్బండ వర్గాలకు ప్రజా ప్రభుత్వ అండ కార్యక్రమంలో భాగంగా మండలంలోని రాగంపేటలో గ్రామ ఇంచార్జి మాజీ ఎంపిపి వల్లాల కృష్ణహరి, గ్రామశాఖ అధ్యక్షుడు ఈర్ల స్వామి ఆధ్వర్యంలో కాంగ్రెస్ జెండా ఆవిష్కరించి గ్రామంలో ప్రజా ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమ పథకాలను వివరించారు. మండల కాంగ్రెస్ అధ్యక్షులు ఇప్ప శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో ప్రజా ప్రభుత్వం ఏర్పడిన తర్వాత పేదల సంక్షేమమే లక్ష్యంగా పని చేయడంతో పాటు రేవంత్ రెడ్డి నాయకత్వంలో ఇందిరమ్మ రాజ్యం దిశగా పరిపాలన సాగిస్తున్నామన్నారు. చొప్పదండి



శాసనసభ్యులు మేడిపల్లి సత్యం సహకారంతో నియోజకవర్గంలో సంక్షేమం అభివృద్ధిని జోడు గుర్రాలుగా పరుగులు పెట్టిస్తున్నామని రాబోవు స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ బలపరచిన అభ్యర్థులను గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో మార్కెట్ ఛైర్మన్ కొత్తూరీ మహేష్, పట్టణ అధ్యక్షుడు నిజానపురం చందు, ఆత్మ ఛైర్మన్ గుర్రం రాజేందర్ రెడ్డి, ముద్దసాని రంగన్న, ముద్దం తిరుపతి, పెరుమాండ్ల గంగయ్య గౌడ్, కొట్టె అశోక్, మునిగాల సుధాకర్ గౌడ్, మావురపు రాములు, చీకటి కుమారస్వామి, కడారి శంకర్, జక్కుల అనిల్ కుమార్, పెరుమాండ్ల రవి, దూస కైలాసపతి, కళ్యాణపు శ్రీనివాస్, జహంగీర్, కుందేళ్ళ. బాలకిషన్, కళ్లెం. రవీందర్ రెడ్డి, బుస.భీమయ్య, ఎండి.పాషా, ఎరుకల.పరశురాములగౌడ్, శ్రీనివాస్ గౌడ్, కనుకట్ల సురేష్, ఈర్ల.కుమార్, మామిడి.శ్రావణ్, సింగసాని.ఓదయ్య, ఐతరవేణి.లచ్చయ్య, కోమల్ల.అశోక్, దీకొండ.రాజు, దీకొండ.స్వామి, ఎలిగేటి.శ్రీనివాస్ గ్రామంలోని కుల సంఘాల అధ్యక్షులు బొమ్మరవేణి.భూమయ్య, ఆవుల.రాజయ్య, ఉడుతరాజేశం, దీకొండ.రత్నసాయి, జక్కుల జనార్ధన్, పల్లపు కుమార్, ఇరుకుల్ల సంతోష్ తదితరులు పాల్గొన్నారు.

# ఆర్టీసీ బస్సు సర్వీస్ ను జెండా ఊపి ప్రారంభించిన దేవరకొండ శాసనసభ్యులు



అక్షరవిజేత దేవరకొండ

దేవరకొండ పట్టణంలోని ఆర్టీసీ డిపోలో వైజాగ్ కాలని గ్రామానికి నూతన బస్సు సర్వీస్ ప్రారంభోత్సవ కార్యక్రమంలో హాజరై, ఆర్టీసీ బస్సు సర్వీస్ ను జెండా ఊపి ప్రారంభించిన దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ వైజాగ్ కాలని గ్రామస్తులు ఆర్టీసీ బస్సును సద్వినియోగం చేసుకోవాలి తెలిపారు.ప్రయాణికులకు మెరుగైన సౌకర్యాలు కల్పించాలని ఆర్టీసీ అధికారులను కోరారు. ప్రయాణికులు అధికంగా ఉన్న ప్రాంతాల్లో ఆర్టీసీ బస్సులు నడపాలని, ఇబ్బందులు లేకుండా నిత్యం పర్యవేక్షించాలని అధికారులకు సూచించారు.రాష్ట్ర ప్రభుత్వం ప్రజల సంక్షేమానికి కృషి చేస్తుందని వివరించారు గత బిఆర్ఎస్ ప్రభుత్వంలో ఆర్టీసీని నిర్లక్ష్యం చేశారని, ప్రజా ప్రభుత్వంలో ప్రతి గ్రామానికి ఆర్టీసీ బస్సులు నడిపిస్తున్నామన్నారు.ఈ కార్యక్రమంలో ప్రజా ప్రతినిధులు, వివిధ అనుబంధ సంఘాల నాయకులు, యువజన కాంగ్రెస్ నాయకులు, మాజీ జడ్పీటీసీలు, మాజీ ఎంపీపీలు, పట్టణ మాజీ కౌన్సిలర్లు,మాజీ సర్పంచులు, మాజీ ఎంపీటీసీలు, మాజీ కో ఆప్షన్ సభ్యులు,వివిధ హోదాల్లో ఉన్న నాయకులు,కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, ఆర్టీసీ కార్మికులు, ఆర్టీసీ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# రాయికల్ మండలంలో ఇందిరమ్మ ఇండ్ల మంజూరు పత్రాల పంపిణీ





అక్షరవిజేత, రాయికల్:

మండలంలోని రామాజీపేట బోర్నపల్లి, వడ్డెలింగాపూర్ , తాట్లవాయి,భూపతిపూర్ ఇటిక్యాల గ్రామాలలో ఇల్లు లేని పేదవారికి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం చే మంజూరైన మొదటి విడత ఇందిరమ్మ ఇండ్ల పంపిణీ పత్రాలను లబ్ధిదారులకు రాయికల్ మండల అభివృద్ధి అధికారి బింగి చిరంజీవి ఇందిరమ్మ ఇళ్ల కమిటీ సభ్యులు, గ్రామపంచాయతీ కార్యదర్శి తో కలిసిరామాజీపేట గ్రామంలో మరియు బోర్నపల్లి గ్రామంలో మండల రెవెన్యూ ఇన్స్పెక్టర్ పద్మయ్య స్థానిక నాయకులు పంచాయతీ సెక్రెటరీ కలిసి, తాట్లవాయి గ్రామంలో హౌసింగ్ భవన నిర్మాణ శాఖ(హౌసింగ్ డిపార్ట్మెంట్) అసిస్టెంట్ ఇంజనీర్ తిరుమల లు పంపిణీ చేశారు. అనంతరం అధికారులు మాట్లాడుతూ మంజూరు అయిన తేదీ నుండి 45 రోజులలో ఇళ్ల నిర్మాణ మొదలుపెట్టి ఒక సంవత్సరం లోపు పూర్తి చేయాలని, ఇండ్ల నిర్మాణం నిర్మాణం 400 చదరపు గజాల విస్తీర్ణం నుండి 600 చదరపు గజాలవరకు మించకుండా ఉండి స్లాబు తో నిర్మాణం చేసుకోవాలని, లబ్ధిదారుడు అన్హరుడిగా తేలిన ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా నిర్మాణం చేసిన నిర్మాణ పనులను నిలిపివేస్తూ పథకం నుండి రద్దు చేస్తామని తెలిపారు. మంజూరైన 5 లక్షల రూ:లను ఇంటి నిర్మాణం వివిధ దశలలో చెల్లింపులు ఉంటాయన్నారు. ఈ కార్యక్రమంలో ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారుల ఎంపిక కమిటీ సభ్యులు,మాజీ సర్పంచులు బెజ్జంకి రమా మోహన్, జక్కుల చంద్రశేఖర్, రాజులత, నాయకులు కోల శ్రీనివాస్, కొసరి మహేష్, గుర్ర మహేందర్ గౌడ్, బోదాసు జలపతి, లబ్ధిదారులు గ్రామపంచాయతీ కార్యదర్శులు, ప్రత్యేక అధికారులు, ప్రజలు పాల్గొన్నారు.

# పేద ప్రజల కళ్ళల్లో ఆనందం చూస్తున్న ప్రజా ప్రభుత్వం

## జిల్లా కాంగ్రెస్ మహిళా ప్రధాన కార్యదర్శి పోరెడ్డి లక్ష్మి ప్రభాకర్

అక్షర విజేత:రఘునాథపల్లి:



పేద ప్రజల కళ్ళల్లో ఆనందాన్ని కాంగ్రెస్ ప్రజా పాలన చూస్తుందని జిల్లా మహిళా కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి పోరెడ్డి లక్ష్మీ ప్రభాకర్ అన్నారు. బుధవారం ఆమె మాట్లాడుతూ... ప్రభుత్వం ఏర్పడి సంవత్సరన్నర కాలంలో ప్రజలకు ఇచ్చిన హామీలను ఒక్కొక్కటిగా నెరవేరుస్తూ పేద ప్రజల మన్నులను కాంగ్రెస్ ప్రభుత్వం పొందుతుందని అన్నారు. ప్రజలకు తెల్ల రేషన్ కార్డుపై ఉచిత సన్న బియ్యం పంపిణి, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, రైతులకు రెండు లక్షల రుణమాఫీ,విద్యార్థులకు విద్యాభివృద్ధికి, ఇండ్లు లేని నిరుపేదలకు ఇందిరమ్మ ఇండ్లు ఇచ్చి ప్రజల గుండెల్లో చిరస్థాయిగా కాంగ్రెస్ ప్రభుత్వం చెరగని ముద్ర ఆమె అన్నారు.అభివృద్ధి కార్యక్రమాలను చేస్తున్న రేవంత్ రెడ్డి ఆలోచన విధానానికి కాంగ్రెస్ ప్రభుత్వం లో ప్రజలు సుభిక్షంగా ఉంటున్నారాని ఆమె అన్నారు. బిఆర్ఎస్ నాయకులు కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధిని చూసి తట్టుకోలేక లేనిపోని అబండాలను ప్రభుత్వం పై వేస్తుందని అన్నారు.బిఆర్ఎస్ నాయకుల మాటలను ప్రజలు నమ్మే స్థితిలో లేరని తప్పుడు ఆలోచనలతో చూస్తున్న వారి ప్రచారాలను కాంగ్రెస్ నాయకులు సమర్థవంతంగా తిప్పి కొట్టాలని వారు కోరారు. కుటుంబ పాలన తో పేద ప్రజలను ఏనాడు పట్టించుకోని బిఆర్ఎస్ పార్టీకి తెలంగాణలో నూకలు చెల్లినాయని అన్నారు.రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి కార్యక్రమాలను ఇంటింటికి చేరే విధంగా ప్రచారాలను ముమ్మరంగా చేయాలని, ప్రతి కార్యకర్త ఒక సైనికుల పనిచేయాలని ఆమె ఆకాంక్షించారు.

# మహిళలు ఆర్థికంగా ఎదిగి ఆత్మగౌరవంతో జీవించాలి

**మహిళలు వ్యాపార వేత్తలుగా ఎదిగి మరో 10 మందికి ఉపాధి కల్పించాలి**
**మహిళల పేరు మీదే రేషన్ కార్డు, ఇందిరమ్మ ఇండ్ల జారీ..**
**కోటి మహిళలను కోటీశ్వరులుగా మార్చడమే ప్రజా ప్రభుత్వ లక్ష్యం**
**మహిళా సంఘాలకు వడ్డీ లేని రుణాలు ఆత్మస్థైర్యానికి అందమైన ఆరంభం**
**ఇది మా ప్రజా ప్రభుత్వ సంకల్పం**
**ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్.**





అక్షరవిజేత. దేవరకొండ

దేవరకొండ పట్టణంలోని సాయి శివ గార్డెన్ లో జిల్లా గ్రామీణ అభివృద్ధి సంస్థ, గ్రామీణ పేదరిక నిర్మూలన సంస్థ వారి ఆధ్వర్యంలో నిర్వహించిన ఇందిరా మహిళా శక్తి సంబరాలలో పాల్గొని,మహిళా సంఘాలకు వడ్డీ లేని రుణాల చెక్కులను పంపిణీ చేసిన దేవరకొండ శాసన సభ్యులు


పెద్ద ఎత్తున తరలివచ్చి స్వాగతం పలికిన ప్రజలందరికీ నా ధన్యవాదాలు మహిళల సాధికారత, పేదలకు న్యాయం కోసం మన కాంగ్రెస్ ప్రభుత్వం కట్టుబడి ఉంది అని అన్నారు రాజకీయాలకు అతీతంగా ప్రతి అర్హుడికి ఇందిరమ్మ ఇల్లు.

ఇంటి నిర్మాణం వేగంగా పూర్తయేలా ప్రతి వారం బిల్లుల చెల్లింపుతో నిధుల మంజూరు చేస్తున్నాము తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ముఖ్యమంత్రి శ్రీ రేవంత్ రెడ్డి గారు మహిళల కోసం ప్రత్యేకంగా వడ్డీ లేని రుణాలు అందిస్తున్నారు అని అన్నారు ఇందిరా మహిళా శక్తి సంబరాల్లో భాగంగా ఆడబిడ్డల అభివృద్ధి కోసం తెలంగాణ ప్రగతి కోసం రాష్ట్ర ప్రభుత్వం మహిళలను కోటీశ్వరులను చేసే దిశగా మహిళా సమాఖ్య సంఘాలకు ఆర్థిక సహాయం.

వడ్డీ లేని రుణాల చెక్కులు, లోన్ భీమా, ప్రమాద చెక్కులను మహిళలకు పంపిణీ చేశారు.వడ్డీ లేని రుణాల కార్యక్రమాన్ని తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం మరోసారి ప్రవేశపెట్టిందని, మహిళల చేతిలో డబ్బులు ఉండాలని మహిళలను కోటీశ్వరులను చేసే లక్ష్యంతో ఇందిరమ్మ ప్రభుత్వం అనేక కార్యక్రమాలను అమలు చేస్తుందని తెలిపారు. లోన్ భీమా, ప్రమాద భీమా వంటి పథకాలను గతంలో ఏ ప్రభుత్వం కూడా ఆలోచించ లేదని అన్నారు. దేవరకొండలో లోన్ భీమా కింద 37మంది సంఘ సభ్యులకు 34.72 లక్షల రూపాయలు,ప్రమాద భీమా క్రింద 03మంది 30 లక్షల రూపాయల ఆర్థిక సహాయం అందిస్తున్నామని అన్నారు దేవరకొండ నియోజకవర్గంలో 4237 మహిళా సంఘాలకు 03 కోట్ల 89 లక్షల రూపాయల వడ్డి లేని రుణాల క్రింద పంపిణీ చేస్తున్నామని అన్నారు. మహిళా సంఘాలకు స్త్రీ నిధి కింద 3577మందికి గాను 56 కోట్ల రూపాయలు పంపిణీ చేస్తున్నట్లు తెలిపారు ఈ కార్యక్రమంలో ప్రజా ప్రతినిధులు, వివిధ అనుబంధ సంఘాల నాయకులు,మహిళా సంఘాల నాయకురాలు,మహిళా సంఘాల అధికారులు, మాజీ జడ్పీటీసీలు, మాజీ ఎంపీపీలు, మాజీ సర్పంచులు, మాజీ ఎంపీటీసీలు, మాజీ కో ఆప్షన్ సభ్యులు, యూత్ కాంగ్రెస్ నాయకులు,మండల పార్టీ అధ్యక్షులు తదితరులు పాల్గొన్నారు

# మియాపూర్ శ్రీ కనకదుర్గా కాళీ మాతా ఆలయంలో అంగరంగ వైభవంగా శాకాంబరీ ఉత్సవం

**కన్నుల పండుగలా వేడుక వందలాది భక్తుల సందర్శన**





శేరిలింగంపల్లి అక్షరవిజేత న్యూస్

మియాపూర్ బస్ బాడీ వద్ద గల శ్రీ కనకదుర్గా కాళీమాతా ఆలయంలో ఆలయ ప్రధాన అర్చకులు మాన్య సందీప్ మహరాజ్ ఆధ్వర్యంలో కనక దుర్గా కాళీ మాతా ఆలయ కమిటీ అధ్యక్షులు బండారు వినయ్ రాజ్ ముదిరాజ్, బండారు మోహన్ ముదిరాజ్, జనరల్ సెక్రటరీ లు బి.ఎస్.ఎన్ సాయి యాదవ్, శ్రావణ్ నాయుడు ఉపాధ్యక్షులు గుండె దయానంద్ ముదిరాజ్ తదితరుల ఆధ్వర్యంలో అమ్మవారిని శాకాంబరీ రూప అలంకరణ కోసం శాఖాహార కూరకాయలు, ఫలాలతో తో మాలలు గా తయారు చేసి భక్త మహాశయులు, మహిళలు కృషి చేసి వారి సహకారం తో అమ్మ వారిని అలంకరించి ఘనంగా శాకాంబరీ ఉత్సవం నిర్వహించారు. మునుపెన్నడూ లేని విధంగా అమ్మ వారి శాకాంబరీ ఉత్సవం ను అంగరంగా వైభవం గా కన్నుల పండుగ ల నూతన ఆలయ కమిటి సభ్యులు భక్తి శ్రద్ధలతో అమ్మ వారి కి ప్రత్యేక పూజలు ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమంలో బండారు మోహన్ ముదిరాజ్, బిజెపి మియాపూర్ డివిజన్ ప్రెసిడెంట్ ఆకుల లక్ష్మణ్ ముదిరాజ్, చందు, పట్టాభిరామ్, శ్రీకాంత్, సురేష్, వంశీ , నవీన్, సాయి, అనోక్, ఇంద్రనీల్, మనోజ్, నాని పంతులు తదితరులతో పాటుగా పెద్ద ఎత్తున భక్త మహాశయులు పాల్గొన్నారు. ఆలయం లో అమ్మ వారిని దర్శించిన భక్త మహాశయులకి కోరిన కోర్కెలు నెరవేరి నిత్యం అమ్మ ఆశీర్వాదములు ఉంటాయని అలాగే గురువారం రోజున చండీ హోమం నిర్వహించబడుతుందని కావున భక్తులు ఈ కార్యక్రమంలో అధిక సంఖ్యలో హజరై అమ్మ వారి కృపా కటాక్షముల కి పాత్రులు కాగలరని శ్రీ కనక దుర్గా కాళీ మాతా ఆలయ ప్రధాన అర్చకులు మాన్య సందీప్ మహరాజ్, నాని పంతులు, శ్రావణ్ నాయుడు లు ఈ సందర్భంగా తెలియజేశారు.

# కాంగ్రెస్ పాలనలో విద్యావ్యవస్థ నిర్వీర్యం

**మాజీ ఎమ్మెల్యే డాక్టర్ మెతుకు మెతుకు ఆనంద్**

అక్షరవిజేత, వికారాబాద్ ప్రతినిధి





కాంగ్రెస్ పాలనలో విద్యావ్యవస్థ నిర్వీర్యమవుతుందని మాజీ ఎమ్మెల్యే డాక్టర్ మెతుకు ఆనంద్ అన్నారు.బుధవారం వికారాబాద్ జిల్లా బి ఆర్ ఎస్ పార్టీ అధ్యక్షులు, మాజీ ఎమ్మెల్యే డాక్టర్ మెతుకు ఆనంద్ అన్నంలో పురుగులు రావడం, ఫుడ్ పోయిసన్ జరగడంతో మర్పల్లి మండల కేంద్రంలోని మర్పల్లి కేజీబీవీ,సిరిపురం హాస్టల్ లను సందర్శించారు.ఈ సందర్భం గా ఆయన మాట్లాడుతూ, విద్యార్థులు త్వరగా కోలుకోవాలని, గురుకులాల్లో తరుచూ ఫుడ్ పాయిజన్ అనేది అభం శు భం తెలియని విద్యార్థుల పాలిట శాపంగా మారిందనీ ,ప్రభుత్వ నిర్లక్ష్యం ఖరీదు ఎన్నో ప్రాణాలు బలి తీసుకుందని అన్నారు.ఫుడ్ పాయిజన్ జరిగిన తర్వాత విద్యార్థులకు సకాలంలో చికిత్స అందించకపోవడంతో ప్రాణాల మీదకు వస్తోందనీ,విద్యార్థులకు కల్తీ ఆహారం పెడితే జైలుకు పంపిస్తామన్న సీఎం రేవంత్ రెడ్డి ఎక్కడ దాక్కున్నాడని, ఇప్పుడు ఎవరిని పంపాలో తెలపాలని అన్నారు.ఫుడ్ పాయిజన్ అయిన వసతి గృహాల్లో అందరు విద్యార్థులకు ముందస్తుగా అవసరమైన అన్ని పరీక్షలు నిర్వహించి, అవసరమైతే ఆసుపత్రికి తరలించి, మంచి వైద్యం అందించాలని అన్నారు.మాటలే తప్ప చేతలు లేని ముఖ్యమంత్రి నిర్లక్ష్య తీరు వల్ల ఇంకెంత మంది విద్యార్థులు ఆసుపత్రిపాలు కావాలనీ ఇంకెందరు ప్రాణాలు కోల్పోవలసి వస్తుందని ఆవేదనను వ్యక్తం చేశారు.నాటి సంక్షేమ పాఠశాలలు నేడు దుర్భర స్థితికి వచ్చాయని,దీనికి కారణం ప్రభుత్వ నిర్లక్ష్యమేనని అన్నారు.చేతనైతే గురుకులాలలో విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలని, రాష్ట్రంలో విద్యార్థుల ఆత్మహత్యలు, కల్తీలేని ఆహారం కోసం ధర్నాలు, రాస్తారోకోలు వసతి గృహాల్లో పిల్లలకు కుక్క కాట్లు, పాము కాట్లు, ఎలుక కాట్లు, కరెంటు షాకులు లాంటి సంఘటనలు సర్వసాధారణమైపోయాయనీ అన్నారు. ఈ కార్యక్రమంలో మర్పల్లి మండలం బి ఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు శ్రీకాంత్ రెడ్డి, మాజీ జెడ్పిటిసి మధుకర్, మాజీ వైస్ ఎంపీపీ మోహన్ రెడ్డి, మైనార్టీ సెల్ అధ్యక్షుడు రహీం, మండల పార్టీ ఉపాధ్యక్షుడు అశోక్ బిఆర్ఎస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# కేసీఆర్ పాలనలో నీళ్లు పుష్కలం

**నేడు వృధగా సముద్రం పాలయితున్న నీళ్లు
రైతులకు సాగునీరు ఇస్తే కేసీఆర్ కు పేరు వస్తుందని,
కాంగ్రెస్ కుట్ర పూరితమైన ఆలోచన
రైతులను అరిగోస పెడుతున్న ఈ కాంగ్రెస్ దద్దమ్మ ప్రభుత్వం.
సాగునీరు విడుదల చేయాలని కరీంనగర్ కలెక్టర్ కి
వినతి పత్రం ఇచ్చిన బి అర్ ఎస్ మాజీ ఎమ్మెల్యే సుంకే రవిశంకర్**



అక్షర విజేత,చొప్పదండి

చొప్పదండి మాజీ ఎమ్మెల్యే సుంకే రవిశంకర్ సాగునీరు విడుదల చేసి రైతన్నలను ఆదుకోవాలని చొప్పదండి నియోజకవర్గ ఆరు మండలాల బిఆర్ఎస్ నాయకులతో కలసి కరీంనగర్ కలెక్టర్ పమేలా సత్పతి కి, వినతి పత్రం అందించారు.అనంతరం, ఆయన మాట్లాడుతూ వర్షాలు సరిగా పడక, ఉన్న కాల్వలలో నీరు రాక భూగర్భజలాలు అడుగంటి బోర్లు, చెరువులు, కుంటలు, చుక్క నీరు లేకుండా దర్శనమిస్తున్నాయని పేర్కొన్నారు.నేడు సముద్రం లో వేలాది క్యూసెక్కుల నీళ్లు వృధా పోతున్న, నీటిని ఎత్తిపోయలేని ఈ అసమర్ధత ప్రభుత్వం, రైతులపై కక్ష కట్టిందన్నారు.

కేసీఆర్ పాలనలో రైతులు ఇబ్బంది పడకుండా పంటలకు సాగునీరు అందించారని గుర్తు చేశారు.వర్షాకాలం సీజన్ ప్రారంభై నెలరోజుల దాటిపోతున్న చొప్పదండి నియోజకవర్గంలో సరైన వర్షాలు పడక రైతులు అనేక ఇబ్బందులు పడుతున్నారని అన్నారు.రాష్ట్రంలో ముందస్తు వర్షాలు పడడంతో సంతోషించిన రైతులు, అదే ఊపులో పంటల సాగుకు కదిలి నాట్లు వేసుకున్నారని,తీరా వర్షాల జాడ లేక భూమిలో వేసుకున్న నారుమళ్లకు నీరందక రైతన్నలు సతమతమవుతున్నారని అన్నారు.

నియోజకవర్గం లో ఒక్క వర్షం కూడా అనుకున్నంత పడలేదని, ప్రతి రోజు చిరు జల్లుల కురుస్తున్నాయి తప్ప భారీ వర్షం పడక చెరువులు, కుంటలు నీళ్ల లేక అడుగంటాయి. వర్షాలు లేక నారుమల్లు ఆలస్యం అవుతుండగా పత్తి చేన్లలో మందులు స్ప్రే చేద్దామన్న చేసేదేమి లేక రైతులు ఇండ్లు, బోరు బావుల వద్ద నుంచి ట్రాక్టర్లలో డ్రమ్ములు పెట్టి వాటిలో నీళ్లు నింపి చేన్లకు తరలిస్తున్నారని, నియోజకవర్గమంతటా ఇదే పరిస్థితి ఉందని రైతులు వాపోతున్నారని అన్నారు.

తక్షణమే ఎల్లంపల్లి నుండి నీటిని విడుదల చేసి రైతంగాన్ని ప్రభుత్వం ఆదుకోవాలని అయిన డిమాండ్ చేసారు.

లేని పక్షంలో రైతులతో కలసి పెద్ద ఎత్తునా ధర్నా, రాస్తారోకోలు చేపడుతామని ప్రభుత్వాన్ని హెచ్చరించారు.

## ఆత్మహత్యయత్నంకి ప్రయత్నించిన లక్ష్మిదేవిపల్లి తాజా మాజీ సర్పంచ్ భర్త

హాస్పిటల్లో పరామర్శించిన ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం



అక్షర విజేత,చొప్పదండి

చొప్పదండి నియోజకవర్గం గంగాధర మండలం లక్ష్మిదేవి పల్లి గ్రామ తాజా మాజీ సర్పంచ్ తాళ్ళ విజయలక్ష్మి భర్త రవి గత బీఆరెస్ ప్రభుత్వ హయం లో గ్రామభివృద్ధి కోసం అప్పులు తెచ్చి పనులు చేయించారుఆనాటి బిఆరెస్ ప్రభుత్వం వారికి సకాలం లో బిల్లులు చెల్లించక పోవడం వల్ల అప్పులు తెచ్చి పనులు చేసిన సర్పంచులు ఆర్థిక ఇబ్బందులతో తీవ్ర ఇబ్బందులు పడ్డారు ఈ నేపథ్యం లో చేసిన పనులకు ఆనాటి బిఆరెస్ ప్రభుత్వం బిల్లులు చెల్లించకుండా మోసం చేసిందని ఆర్థిక ఇబ్బందులు భరించలేక తీవ్ర మనస్థాపం చెంది నిన్న పురుగుల మందు తాగి ఆత్మహత్యయత్నం చేశారు.విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం ఆసుపత్రిలో చకిత్స పొందుతున్న ఆయనను పరామర్శించి చికిత్సకు అయ్యే మొత్తం ఖర్చు స్వయంగా బరిస్తానని వారి కుటుంబ సభ్యులకు చెప్పి ధైర్యం నింపారు వారికి ఏ సమస్య వచ్చిన తనను కుటుంబ సభ్యుడిగా బావించి చెప్పాలని అండగా ఉంటామని భరోసా ఇచ్చారు. సర్పంచులకు చెల్లించే బిల్లుల విషయం లో ఆనాటి బిఆరెస్ పార్టీ అనుసరించిన నీచమైన విధానాల వల్లే ఈరోజు సర్పంచులు అప్పుల ఊబిలో చిక్కుకు పోయారు బిల్లులు చెల్లిస్తాం పనులు చేయండి అని ఆనాటి కేసీఆర్ ప్రభుత్వం సర్పంచులను ఆర్థికంగా వాడుకుని వారికి బిల్లులు ఇవ్వకుండా మోసం చేసిన పార్టీ బిఆరెస్ పార్టీ అని తీవ్రంగా విమర్శలు చేశారు.

# జగదీశ్వర్ రెడ్డి దిష్టి బొమ్మ దగ్ధం చేసిన ఎదులాపురం మున్సిపల్ కాంగ్రెస్ నాయకులు





అక్షర విజేత రూరల్:-

బుధవారం ఎదులాపురం మున్సిపాలిటీ పరిధిలోని వరంగల్ క్రాస్ రోడ్ నందు ఖమ్మం జిల్లా కాంగ్రెస్ నాయకులు భూక్యా సురేష్ నాయక్ ఆధ్వర్యంలో సూర్యాపేట ఎం ఎల్ ఎ జగదీశ్వర్ రెడ్డి దిష్టి బొమ్మను దగ్ధం చేశారు.నిన్న తెలంగాణ రాష్ట్ర రెవెన్యూ గృహ నిర్మాణ మరియు సమాచార శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి పై జగదీశ్వర్ రెడ్డి చేసిన అనుచిత వ్యాఖ్యలను ఖండిస్తూ ఈ రోజు పెద్ద ఎత్తున ఎదులాపురం మున్సిపాలిటీ కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొని జగదీశ్వర్ రెడ్డి దిష్టి బొమ్మను దహనం చేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వేల మంది మేలు కోరే మంచి మనసున్న పొంగులేటి.శ్రీనన్న పై జగదీశ్వర్ రెడ్డి అనుచిత వ్యాఖ్యలు ఇంకోసారి చేస్తే సహించేది లేదని తీవ్ర స్థాయిలో మండిపడ్డారు.శ్రీనన్న అంచలంచెలుగా ఎదుగుతున్నది చూసి ఓర్వలేకనే దుష్ప్రచారం చేస్తూ పబ్బం గడుపుతున్నారని దుయ్యబట్టారు.శ్రీనన్న చరిష్మా ఏంటో తెలంగాణ రాష్ట్ర ప్రజలకు తెలుసన్నారు.నిత్యం ప్రజలతో మమేకమయ్యే శ్రీనన్న పై నిందలు వేయడం హేయమైన చర్య అని ఒళ్ళు దగ్గర పెట్టుకొని మాట్లాడకపోతే జగదీశ్వర్ రెడ్డి ఇంటిని ముట్టడిస్తామని సురేష్ నాయక్ అన్నారు.ఈ కార్యక్రమంలో వారితో పాటు తెలంగాణ రాష్ట్ర ఓబీసీ సెల్ ఉపాధ్యక్షురాలు హారిక నాయుడు,ఖమ్మం జిల్లా కాంగ్రెస్ నాయకులు ధారావత్.రామ్మూర్తి నాయక్,కందుకూరువెంకట నారాయణ,అంబటి.సుబ్బారావు,తమ్మినేని.న వీన్,బిఅజ్మీరా.అశోక్ నాయక్,బానోత్.కిషోర్ నాయక్,వెంపటి.రవి,పాలేరు నియోజకవర్గ యువజన కాంగ్రెస్ అధ్యక్షులు బానోత్.కిరణ్ కుమార్,పాలేరు నియోజకవర్గ ఆత్మ కమిటీ డైరెక్టర్లు, ఎ ఎం సి డైరెక్టర్లు,మున్సిపల్ కాంగ్రెస్ నాయకులు,అనుబంధ సంఘాల కాంగ్రెస్ నాయకులు,మహిళా కాంగ్రెస్ నాయకురాళ్ళు, కార్యకర్తలు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

## స్నేహితురాలి కుటుంబానికి అండగా ఉంటాం అన్న మిత్రులు.



చిన్నంబావి, అక్షర విజేత.

చిన్నంబావి మండల పరిధి లోని పెద్దదగడ గ్రామానికి చెందిన భాగ్యలక్ష్మి భర్త ఇటీవల అనారోగ్యంతో తన అకాల మరణం పొందడం జరిగింది . తన భర్త మరణించడంతో ఆమె కు కుటుంబ బారం మొత్తం మీద పడడంతో ఆమె ఎన్నో ఇబ్బందులు ఎదుర్కొంటుంది.ఆ కుటుంబానికి అండగా తన స్నేహితులు మేమున్నామంటూ ముందుకువచ్చి సాటి పూర్వ విద్యార్థి మిత్రుడు అనారోగ్యంతో అకాల మరణం చెందారన్న విషయం తెలుసుకున్న ఆమె పదవ తరగతి బ్యాచ్ మిత్రులు తమవంతుగా మిత్రుని కుటుంబానికి అండగా నిలవాలని సంకల్పించారు. తన వంతు సహాయం గా రూ.45,000 రూపాయలను సేకరించిన నగదును భాగ్యలక్ష్మి కుటుంబ సభ్యులకు అందజేశారు. అదేవిధంగా ఆమెకు అన్ని విధాలుగా అండగా ఉంటామని వారు భరోసనిచ్చారు. ఆర్థిక సహాయం అందజేసిన వారిలో మౌనిక, ముని, పృధ్వి, గిరి, సోను, బాలకృష్ణ తదితరులు ఉన్నారు.

# భవిష్యత్ తరాల కోసమే వనమహొత్సవం

**జయశంకర్ భూపాలపల్లి
జిల్లా ఎస్పీ కిరణ్ ఖరే ఐపీఎస్**



అక్షర విజేత,గణపురం:

భవిష్యత్తు తరాల సంక్షేమమే వన మహొత్సవ కార్యక్రమ లక్ష్యమని జయశంకర్ భూపాలపల్లి జిల్లా ఎస్పీ కిరణ్ ఖరే ఐపీఎస్అన్నారు. బుధవారం జిల్లా పోలీసు కార్యాలయంలో వన మహొత్సవం కార్యక్రమం నిర్వహించగా,పోలీసు అధికారులు, సిబ్బందితో కలిసి ఎస్పీ మొక్కలు నాటారు.ఈ సందర్భంగా ఎస్పీ కిరణ్ ఖరే మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న వనమహొత్సవ కార్యక్రమంలో జిల్లా పోలీసులు ముందుండాలని, అన్ని పోలీసు స్టేషన్లలో పెద్ద ఎత్తున మొక్కలునాటాలనిఆదేశించారు.అలాగే సమాజంలోనిప్రతిఒక్కరూబాధ్యతాయుతం గా మొక్కలు నాటి, వాటిని సంరక్షించాలని ఎస్పీ పేర్కొన్నారు. ప్రకృతికి అందం మొక్కలేననీ, పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని ఎస్పీ పేర్కొన్నారు.



ఈ కార్యక్రమంలో భూపాలపల్లి జిల్లా అదనపు ఎస్పీ ఏ. నరేష్ కుమార్,వర్టికల్ డిఎస్పి నారాయణ నాయక్, జిల్లా పరిధిలోని సిఐలు, రిజర్వ్ ఇన్స్పెక్టర్లు, ఎస్సైలు పోలీసు సిబ్బంది ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## జాతీయ బిసి సంక్షేమ సంఘం కమిటీలను నియమకం



అక్షర విజేత దేవరకొండ

జాతీయ బీసీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో స్థానిక టీటీడీ కల్యాణ మండపంలో దేవరకొండ పట్టణంలో జాతీయ బీసీ సంక్షేమ సంఘం కమిటీలను నియామకం చేయబడినది దేవరకొండ నియోజకవర్గ ఉపాధ్యక్షునిగా కూరెళ్ళ కృష్ణమాచారి నియమిస్తూ ఉత్తర్వులు జారీ చేయబడినది బుధవారం నుంచి బీసీ ఉద్యమాల్లో చురుగ్గా పాల్గొనాలని కోరుతున్నాం ఈ ఉత్తర్వులను సామాజికవేత్త బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి డాక్టర్ చింతపల్లి శ్రీనివాస్ గౌడ్ చేసినారు ఈ కార్యక్రమంలో పున్న వెంకటేష్ అప్పం వీరయ్య గడ్డం బిక్షపతి సురకారపు దశరథం రెడ్డి కోటేశ్వర్ తదితరులు పాల్గొన్నారు.

## గజ్వేల్ మండలం కోల్గూర్ గ్రామం నుండి బిఆర్ఎస్, కాంగ్రెస్ పార్టీ నుండి బిజెపిలో చేరిన నాయకులు



**అక్షర విజేత గజ్వేల్:**

మెదక్ పార్లమెంట్ సభ్యులు మాధవనేని రఘునందన్ రావు ఎంపీ కార్యాలయంలో బిజెపి సిద్దిపేట జిల్లా అధ్యక్షులు బైరి శంకర్ ముదిరాజ్ గజ్వేల్ మండల అధ్యక్షులు పంజాల అశోక్ గౌడ్ ఆధ్వర్యంలో మెదక్ పార్లమెంట్ సభ్యులు మాధవనేని రఘునందన్ రావు సమక్షంలో గజ్వేల్ మండలం కోల్గూర్ గ్రామం నుండి మల్లం సుమతి మాజీ ఎంపిటిసి సత్త గౌడ్ గ్రామ మాజీ వార్డు మెంబెర్స్ సిలివేరి రాజయ్య చాకలి మల్లేశం తో పాటు దాదాపు 100మంది వివిధ పార్టీల వారు భారతీయ జనతా పార్టీ లో చేరడం జరిగింది. పార్టీలో చేరిన వారిని మాధవనేని రఘునందన్ రావు పార్టీ కండువా కపి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు ఏల్లు రాంరెడ్డి మెదక్ పార్లమెంటు కో కన్వీనర్ నలగామ శ్రీనివాస్ ఏరుపుల వెంకటరమణ బిజెపి రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు సింగం సత్తయ్య మాజీ జడ్పిటిసి, గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపల్ మాజీ చైర్మన్ గాడి పల్లి భాస్కర్ బిజెపి సీనియర్ నాయకులు నత్తి మల్లేశం మహిళా మోర్చ జిల్లా అధ్యక్షురాలు ఉమా బిజెపి గజ్వేల్ అసెంబ్లీ కన్వీనర్ సాయిబాబా, గజ్వేల్ ప్రజ్ఞాపూర్ అధ్యక్షులు మనోహర్ యాదవ్ వివిధ మండల ల అధ్యక్షులు జగదేవ్పుర్ మాజి సర్పంచ్ బుద్ధ సత్యంమండల సీనియర్ నాయకులు వాంజరి రాజు, కౌన్సిల్ సభ్యులు మణే శేఖర్ మండల ప్రధానకార్యదర్శి లు ఇప్ప స్వామి,బారు అరవింద్ రాష్ట్ర జిల్లా మండల సీనియర్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## బిల్ కలెక్టర్ జేఏసీ జిల్లా కోశాధికారిగా కొండ సైదులు



**అక్షర విజేత గరిడేపల్లి**

గ్రామపంచాయతీ బిల్ కలెక్టర్ల జేఏసీ జిల్లా సమావేశం నందుజిల్లా కోశాధికారిగా కొండ సైదులు ను ఎన్నుకున్నారు. గరిడేపల్లి పరిధిలోని రానివ్వడానికి చెందిన ప్రస్తుతం బిల్ కలెక్టర్ల మండల అధ్యక్షులుగా కొనసాగుతున్న కొండ సైదులును బుధవారం జిల్లా కోశాధికారిగా నియమించారు. రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆర్కే నాయుడు సమక్షంలో ఈ ఎన్నిక జరిగినట్లు కొండ సైదులు గౌడ్ తెలిపారు. ఈ కార్యక్రమంలో గరిడేపల్లి బిల్ కలెక్టర్లు అందరూ పాల్గొని వారికి శుభాకాంక్షలు తెలిపినారు.

## ఘనంగా 34వ లయన్స్ క్లబ్ ఆఫ్ ఇబ్రహీంపట్నం ప్రమాణ స్వీకారోత్సవం

**అధ్యక్షులుగా పండుగ బాలరాజ్ ఏకగ్రీవ ఎన్నిక.**




**అక్షర విజేత, ఇబ్రహీంపట్నం :-**

లైన్స్ క్లబ్ ఆఫ్ ఇబ్రహీంపట్నం 34వ ప్రమాణ స్వీకారోత్సవ వేడుకలు ఇబ్రహీంపట్నంలో ఘనంగా నిర్వహించడం జరిగింది. రంగారెడ్డి జిల్లా ఇబ్రహీంపట్నం మున్సిపల్ పరిధిలోని వినోద కన్వెన్షన్ హాల్ లో మంగళవారం రాత్రి లయన్స్ క్లబ్ ఆఫ్ ఇబ్రహీంపట్నం 34వ ప్రమాణ స్వీకార మహోత్సవాన్ని ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిదిగా ఫస్ట్ డిస్టిక్ గవర్నర్ లయన్ కృష్ణ ప్రసాద్, అతిథులుగా ఫస్ట్ వైస్ డిస్టిక్ గవర్నర్ లయన్ కృష్ణారెడ్డి, సెకండ్ వైస్ డిస్టిక్ గవర్నర్ లయన్ డాక్టర్ మంద సురేష్ కుమార్, కోఆర్డినేటర్ లయన్ గుంటక శేఖర్ రెడ్డి పాల్గొని ప్రమాణ స్వీకారాన్ని నిర్వహించడం జరిగింది. ఇబ్రహీంపట్నం లయన్స్ క్లబ్ ప్రెసిడెంట్ గా పండుగ బాలరాజ్, సెక్రెటరీ గా కుమార్, ట్రెజరర్ గా శశిధరప్ప, పిఆర్ఓ గా కెవి.రమేష్ రాజు ప్రమాణం చేశారు. లైన్స్ క్లబ్ నూతన సభ్యులుగా ఆకుల సురేష్, డి.చంద్రారెడ్డి, కె.బాల్ రెడ్డి, సాయినాథ్ సభ్యత్వం తీసుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ సీనియర్ నాయకులు, సభ్యులు తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## లాల్‌బజార్ మహంకాళీ అమ్మవారి దేవాలయంలో ఎమ్మెల్యే శ్రీగణేష్ ప్రత్యేక పూజలు

**అక్షర విజేత, హైదరాబాద్ బ్యూరో:**

ఆషాఢ మాస బోనాల జాతర సందర్భంగా బుధవారం తిరుమలగిరి లాల్ బజార్ మహంకాళీ అమ్మవారి దేవాలయంలో నిర్వహించిన ప్రత్యేక పూజా కార్యక్రమంలో కంటోన్మెంట్ ఎమ్మెల్యే శ్రీగణేష్ పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఆలయ కమిటీ, అధికారులు ఎమ్మెల్యేకు ఆలయ మర్యాదలతో ఘనస్వాగతం పలికి, వేదపండితులచే ఆశీర్వదించారు. అమ్మవారి దర్శనం అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రజలందరూ అమ్మవారి అనుగ్రహంతో సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో, అష్టైశ్వర్యాలతో వర్ధిల్లాలని ఆకాంక్షించారు.

# నిజామాబాద్ జిల్లా ప్రముఖులతో గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ ఇష్టాగోష్టి

### ఫొటో ఎగ్జిబిషన్ సందర్శన






**అక్షర విజేత. నిజామాబాద్ ప్రతినిధి :**

రాష్ట్ర గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ బుధవారం నిజామాబాద్ సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయం కాన్ఫరెన్స్ హాల్ లో జిల్లాకు చెందిన వివిధ రంగాలలో ప్రఖ్యాతిగాంచిన కవులు, కళాకారులు, రచయితలు, జాతీయ, అంతర్జాతీయ అవార్డులు పొందిన క్రీడాకారులు, సామాజిక కార్యకర్తలు పలు రంగాలకు చెందిన ప్రముఖులతో ఇష్టాగోష్టి జరిపారు. తెలంగాణ యూనివర్సిటీ స్నాతకోత్సవ కార్యక్రమంలో పాల్గొన్న అనంతరం, కలెక్టరేట్ కు విచ్చేసిన గవర్నర్ పోలీసుల నుండి గౌరవ వందనం స్వీకరించారు. జిల్లాకు చెందిన శాసన సభ్యులు సుదర్శన్ రెడ్డి, భూపతి రెడ్డి, ధన్పాల్ సూర్యనారాయణ, రాకేష్ రెడ్డి, కలెక్టర్ టి.వినయ్ కృష్ణారెడ్డి, పోలీస్ కమిషనర్ సాయి చైతన్య, అదనపు కలెక్టర్లు అంకిత్, కిరణ్ కుమార్, ట్రైనీ కలెక్టర్ కరోలిన్ చింగ్తియాన్ మావీ తదితరులు గవర్నర్ ను పూల బొకేలు అందించి సాదరంగా స్వాగతం పలికారు. జిల్లాలో వివిధ శాఖల ఆధ్వర్యంలో అమలవుతున్న అభివృద్ధి కార్యక్రమాలు, సంక్షేమ పథకాల అమలు తీరు ప్రతిబింబించేలా ఏర్పాటు చేసిన ఫొటో ఎగ్జిబిషన్ ను గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ మొదటగా సందర్శించారు. జిల్లా పాలనాధికారి టి.వినయ్ కృష్ణారెడ్డి ఫోటో ఎగ్జిబిషన్ ఆధారంగా ఆయా శాఖల కార్యక్రమాల వివరాలను తెలియజేయగా, గవర్నర్ ఎంతో ఆసక్తితో ఫోటో ఎగ్జిబిషన్ తిలకించారు. అనంతరం కాన్ఫరెన్స్ హాల్ లో వివిధ రంగాలలో ప్రఖ్యాతిగాంచిన జిల్లాకు చెందిన కవులు, కళాకారులు, రచయితలు, జాతీయ, అంతర్జాతీయ అవార్డులు పొందిన క్రీడాకారులు, సామాజిక కార్యకర్తలు పలు రంగాలకు చెందిన ప్రముఖులతో ఇష్టాగోష్టి భేటీ నిర్వహించారు. ఆయా రంగాలలో సేవలందిస్తున్న ప్రముఖుల గురించి గవర్నర్ పేరుపేరున వివరాలు తెలుసుకుని అభినందించారు. పిన్న వయసులో ఎవరెస్టు శిఖరాన్ని అధిరోహించిన మలావత్ పూర్ణ, అంతర్జాతీయ ఫుట్ బాల్ క్రీడాకారిణి గూగులోత్ సౌమ్య, కేంద్ర సాహిత్య అకాడమీ అవార్డు గ్రహీత రమేష్ కార్తీక్ నాయక్ లతో పాటు బల్లాష్టు మల్లేష్ (థియేటర్ ఆర్టిస్ట్), కందకుర్తి యాదవరావు (చరిత్రకారులు), చిన్ని కృష్ణుడు (ఆదర్శ రైతు)తో పాటు వివిధ రంగాల ప్రముఖులతో చర్చ గోష్టి జరిపిన అనంతరం గవర్నర్ వారితో పాటు, జిల్లా అధికారులతో కలిసి ఫోటో సెషన్ లో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో అన్ని శాఖల అధికారులు పాల్గొన్నారు.

# ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించి వైద్యపరమైన భారాన్ని తగ్గించాలి

### - డిఎంహెచ్వో డాక్టర్ అప్పయ్య



**అక్షర విజేత, నడికూడ/ హనుమకొండ**

హనుమకొండ డి.ఎం.హెచ్.ఓ డాక్టర్ అప్పయ్య బుధవారం రోజున రాయపర్తి పీహెచ్సీ పరిధిలో పలు ఉప కేంద్రాలను పర్యటించారు. మొదట ఆరోగ్య ఉప కేంద్రము నార్లాపూర్ తోపాటు చర్లపల్లి ఆరోగ్య ఉప కేంద్రాలను సందర్శించి సార్వత్రిక వ్యాధి నిరోధక కార్యక్రమాలు ఎలా జరుగుతున్నాయని పరిశీలించారు. ఉపకేంద్రం నకు వచ్చిన లబ్ధిదారులను వారికి అందుతున్న సేవలను అడిగి తెలుసుకున్నారు. రికార్డులను రిపోర్టులను పరిశీలించారు. నార్లాపూర్ సబ్ సెంటర్లో విద్యుత్తు సౌకర్యం లేదని సిబ్బంది డి.ఎం.హెచ్.ఓ దృష్టికి తీసుకు రాగా విద్యుత్ సౌకర్యము త్వరలోనే పునరుద్ధరించేటట్టుగా చేస్తానని డి.ఎం.హెచ్.ఓ హామీ ఇచ్చారు. తదనంతరము చర్లపెల్లి ఉపకేంద్రమును సందర్శన చేసి ఉపకేంద్రంలో అందుతున్న ఆరోగ్య సేవలను అక్కడికి వచ్చిన ప్రజలను అడిగి తెలుసుకున్నారు. ఉప కేంద్రంలో , గ్రామాల్లో అందుతున్న సేవలను రికార్డులలో సరిగా పొందుపరచాలని, ప్రజలకు అందుబాటులో వుండాలని ఆదేశించారు. తదనంతరము ప్రతి బుధవారము ప్రతి పి. హెచ్సి లో నిర్వహిస్తున్న సిబ్బంది సమావేశములో భాగంగా రాయపర్తి పీహెచ్సీకి లో హాజరై తగు ఆదేశాలను ఇచ్చారు. సీజనల్ వ్యాధులపై సిబ్బంది అప్రమత్తం గా వుండాలని అన్నారు. ఆశ కార్యకర్తలు , హెల్త్ అసిస్టెంట్ లు , ఏఎన్ఎంలు ప్రతి రోజు గృహ సందర్శన చేసి అవగాహన కలిగించడంతోపాటుగా ,ఫీవర్ కేసులు ఉన్నట్లయితే చికిత్స అందించాలని అన్నారు.

కంఠత్మకూర్ గ్రామం లో ఎక్కువ ఫీవర్ కేసులు వస్తున్నాయని వెంటనే స్పెషల్ ఫీవర్ సర్వే చేపట్టి చికిత్స అందించాలని ఆదేశించారు. గర్భిణీ స్త్రీ వివరాలు అడిగి తెలుసుకున్నారు. ముఖ్యంగా ప్రతి గర్భిణీ స్త్రీ ప్రభుత్వ హాస్పిటల్లో డెలివరీ అయ్యే విధంగా బర్త్ ప్లానింగ్ చేయాలని ప్రభుత్వ సేవలు ప్రజలకు అందుబాటులో ఉంచాలని కోరారు. టిబి ముక్తు భారత్ ప్రోగ్రాంలో భాగంగా జులై 17,18, 19 తేదీలలో పరకాల సివిల్ హాస్పిటల్ లో టీబీ లక్షణాలు గలవారికి టీబీ వ్యాధి బారిన పడే అవకాశమున్న గ్రూపుల వారిని గుర్తించి ముఖ్యంగా గత ఐదు సంవత్సరాలలో టీబీ మందులు వాడిన వారికి ,వారి కుటుంబ సభ్యులకు వారితో కాంటాక్ట్ ఉండే కుటుంబ సభ్యులకు, డయాబెటిక్ వ్యాధి మందులు వాడే వారికి ,పొగాకు మద్యపానము సేవించే వారికి గుర్తించి వారిని పరీక్ష నిమిత్తం మోటివేట్ చేసి పరకాల సివిల్ హాస్పిటల్ లో వైద్య పరీక్షలకు తీసుకురావాలని వైద్య సిబ్బందిని ఆదేశించారు. పరకాల సివిల్ హాస్పిటల్ లో వచ్చే మూడు రోజులు నిర్వహించే టీబీ పరీక్షలను క్యాంపులను ప్రజలు వినియోగించుకొని అవసరం ఉన్నవారికి ప్రభుత్వ ప్రైవేట్ హాస్పిటల్ లలో ఎక్రే పరీక్షలు పరీక్షలు చేసేందుకు సిద్ధం చేసామని అన్నారు. ఈ సమావేశంలో రాయపర్తి పీహెచ్సీ వైద్యాధికారిని డాక్టర్ కొక్కొండ దివ్య పల్లె దావకాన డాక్టర్లు సూపర్వైజర్లు ఏఎన్ఎంలు హెల్త్ అసిస్టెంట్లు తదితరులు పాల్గొన్నారు.

# అగ్రవర్ణాల ఈడబ్ల్యూఎస్ రిజర్వేషన్లు తొలగించాల్సిందే

### బాసర ట్రిపుల్ ఐటీలో బీసీ విద్యార్థులకు అన్యాయం
### తెలంగాణ బీసీ ఉద్యోగుల సంఘ
### రాష్ట్ర అధ్యక్షుడు చంద్రశేఖర్ గౌడ్ డిమాండ్



**అక్షర విజేత, నిజామాబాద్ ప్రతినిధి :**

అగ్రవర్ణాలకు కల్పించిన పది శాతం రిజర్వేషన్లను వెంటనే రద్దు చేసి, ఆ కోటాను బీసీలకు వర్తింపజేయాలని తెలంగాణ బీసీ ఎంప్లాయిస్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు చంద్రశేఖర్ గౌడ్ డిమాండ్ చేశారు. జిల్లా కేంద్రంలోని ఎల్లమ్మగుట్టలో బుధవారం ఆయన విలేకరులతో మాట్లాడారు. జనాభా దామాషా ప్రకారం బీసీలకు రిజర్వేషన్లు లేకపోవడంతో, విద్య, ఉద్యోగ, రాజకీయాల్లో అన్యాయం జరుగుతుందని పేర్కొన్నారు. కామారెడ్డి బీసీ డిక్లరేషన్ ప్రకారం 42శాతం రిజర్వేషన్లు ఇవ్వాల్సిందేనని, రాష్ట్ర ప్రభుత్వం తీసుకువచ్చే ఆర్డినెన్సుకు ఎవరైనా అడ్డుపడితే, తగిన మూల్యం చెల్లించుకోవాల్సి ఉంటుందని హెచ్చరించారు. ట్రిపుల్ ఐటీ బాసర విశ్వ విద్యాలయ అడ్మిషన్లలో బీసీ బిడ్డలకు అన్యాయం జరిగిందని ఆవేదన చెందారు. ఈడబ్ల్యూఎస్ కేటగిరీలో 564మార్కులకు కటాఫ్ ఉండగా, బీసీ ఏ కేటగిరీలో 571మార్కులు, బీ కేటగిరీలో 578మార్కులు, సీ కేటగిరీలో 566మార్కులు, డీ కేటగిరీలో 579మార్కులకు కటాఫ్ జరిగిందని, బీసీ విద్యార్థులకు జరుగుతున్న అన్యాయానికి బాసర ట్రిపుల్ ఐటీ అడ్మిషన్ల ప్రక్రియనే నిదర్శనమని లెక్కలతో వివరించారు. రిజర్వేషన్ల ఉద్యమంలో రాజీలేదని, త్వరలో లక్షలాది బీసీలతో సమావేశం నిర్వహించి, భవిష్యత్తు ప్రణాళిక ప్రకటిస్తామని ప్రభుత్వాన్ని హెచ్చరించారు. అంతకముందు ఆయనను రాష్ట్ర బీసీ సంక్షేమ శాఖ నాన్ గెజిటెడ్ ఆఫీసర్స్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు హెచ్.రేవంత్, తెలంగాణ బీసీ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షులు కరిపే రవీందర్, తెలంగాణ ఎంప్లాయీస్ అసోసియేషన్ నిజామాబాద్ జిల్లా అధ్యక్షులు కె. నాగరాజు, ఇరిగేషన్ క్వాలిటీ కంట్రోల్ డివిజనల్ కార్యాలయ సూపరింటెండెంట్ పోల శ్రీనివాస్, నీటిపారుదల శాఖ ఉద్యోగులు పాల్గొన్నారు.

# విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించడమే లక్ష్యంగా పని చేయాలి

-తెలంగాణ విద్యా కమీషన్ చైర్మన్ ఆకునూరి మురళీ
-ఆదర్శ పాఠశాలల్లో విద్యా బోధనకు ఆహ్లాదకరమైన వాతావరణం కల్పించాలి.
-పైలెట్ ప్రాజెక్టు క్రింద 11 పాఠశాలలను 2 క్యాటగిరీలుగా అభివృద్ధి చేయాలి.
-మార్కెట్ రేటు ప్రకారం ప్రతిపాదనలు తయారు చేయాలి
-స్కూల్ మేనేజ్మెంట్ కమిటీ ఆధ్వర్యంలో అభివృద్ధి పనులు.
-మధిర నియోజకవర్గంలో పైలెట్ ప్రాజెక్టు క్రింద 11 ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధికి తీసుకోవాల్సిన చర్యలపై జిల్లా కలెక్టర్ తో కలిసి సమీక్షించిన విద్యా కమిషన్ చైర్మన్.






అక్షర విజేత ఖమ్మం:

విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించడమే లక్ష్యంగా అధికారులు పని చేయాలని తెలంగాణ విద్యా కమీషన్ చైర్మన్ ఆకునూరి మురళీ అన్నారు.

కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్లో తెలంగాణ విద్యా కమీషన్ చైర్మన్ ఆకునూరి మురళీ జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డాక్టర్ పి. శ్రీజ లతో కలిసి బుధవారం సంబంధిత అధికారులతో మధిర నియోజకవర్గంలో పైలెట్ ప్రాజెక్టు క్రింద 11 ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధికి తీసుకోవాల్సిన చర్యలపై సమీక్షించారు.ఈ సందర్భంగా తెలంగాణ విద్యా కమీషన్ చైర్మన్ ఆకునూరి మురళీ మాట్లాడుతూ, పేద విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించడమే లక్ష్యంగా మనమంతా ధృడచిత్తంతో పని చేయాలన్నారు. తెలంగాణ విద్యా కమీషన్ తరపున ప్రభుత్వానికి అంతర్జాతీయ స్థాయిలో ప్రతి మండలంలో తెలంగాణ పబ్లిక్ స్కూల్స్ ప్రవేశ పెట్టాలని సిఫార్సు చేశామని అన్నారు. మధిర నియోజకవర్గం పరిధిలో ప్రభుత్వ పాఠశాలలను ఆదర్శవంతంగా అభివృద్ధి చేయాలని అన్నారు. ప్రతి పాఠశాలలో టీచింగ్ సరిగ్గా జరిగేలా, ఉపాధ్యాయులకు, విద్యార్థులకు ఆహ్లాదకరమైన వాతావరణం సృష్టించాలని అన్నారు. ఈ దిశలో 11 ప్రభుత్వ పాఠశాలలను గుర్తించినట్లు, అందులో 2 పాఠశాలలను క్యాటగిరి ఒకటి క్రింద, 9 పాఠశాలలను క్యాటగిరి రెండుగా విభజించాలని అన్నారు. క్యాటగిరి 1 లోని రెండు పాఠశాలలను ఎంపిక చేసి, వాటిలో 1000 నుంచి 1200 మంది విద్యార్థులకు సరిపడా తరగతి గదులు, లైబ్రరీ, ల్యాబ్స్, స్పోర్ట్స్, కిచెన్, డైనింగ్ హాల్, కాంపౌండ్ వాల్ వంటి వివిధ సౌకర్యాలు పూర్తి స్థాయిలో అందించాలని అన్నారు.

క్యాటగిరి 2 లోని 9 ప్రభుత్వ పాఠశాలల్లో కోటి నుంచి 2 కోట్లు ఖర్చు చేసి అభివృద్ధి చేసేందుకు ప్రణాళికలు తయారు చేయాలని అన్నారు. క్యాటగిరి 1 లో సిరిపురం, జమలాపురం పాఠశాలలను ఎంపిక చేస్తున్నట్లు, వీటిని పూర్తిస్థాయిలో తెలంగాణ పబ్లిక్ స్కూల్స్ గా అభివృద్ధి చేయాలని విద్యా కమిషన్ చైర్మన్ తెలిపారు.

క్యాటగిరి 1 లోని 2 పాఠశాలల్లో 25 నుంచి 30 తరగతి గదులు ఉండేలా చర్యలు తీసుకోవాలని, కార్పోరేట్ స్థాయిలో తరగతి గదులను డిజైన్ చేయాలని, గ్రీన్ బోర్డు, డ్యూయల్ డెస్క్, ఫ్యాన్, లైట్లు ఏర్పాటు చేయాలని, తరగతి గదిలో వెంటిలేషన్ ఉండాలని, విద్యుత్ వైరింగ్ పక్కాగా జరగాలని అన్నారు. పాఠశాలలో పిల్లలు క్లాస్ రూమ్ వెళ్ళే వాక్ వే కలర్ ఫుల్ గా, ఆకర్షణీయంగా ఉండాలని అన్నారు.తెలంగాణ పబ్లిక్ స్కూల్స్ లో గ్రంథాలయం, ల్యాబ్స్, స్పోర్ట్స్ సౌకర్యాలు కామన్ గా నిర్మించాలని తెలిపారు. పాఠశాలలో కాంపౌండ్ వాల్ తప్పనిసరిగా వుండాన్నారు. పాఠశాల అభివృద్ధి పనుల ప్రతిపాదనలు వేసే సమయంలో ఇంజనీరింగ్ అధికారులు జాగ్రత్తగా ఉండాలని, మార్కెట్ రేటుకు అనుగుణంగా ప్రతిపాదనలు సిద్ధం చేయాలని అన్నారు.

స్కూల్ మేనేజ్మెంట్ కమిటీ ద్వారా అభివృద్ధి పనులు చేయాలని అన్నారు. ఈ కమిటీలో విద్యార్థుల తల్లిదండ్రులు మాత్రమే 30 మంది సభ్యులు ఉండాలని, వీరిలో 50 శాతం తప్పనిసరిగా మహిళలు ఉండాలని అన్నారు. పాఠశాల అభివృద్ధి పనులను స్కూల్ మేనేజ్మెంట్ కమిటీ ఆమోదించాలని, చెక్కుల ద్వారానే చెల్లింపులు జరిగేలా చూడాలని అన్నారు.పాఠశాలలోని ఒక్కో విద్యార్థి నుంచి నామినల్ గా వేయి రూపాయల ఫీజు వసూలు చేసి స్కూల్ కార్పస్ ఫండ్ సృష్టించాలని, భవిష్యత్తులో ఎటువంటి మరమ్మత్తు పనులు, పాఠశాల నిర్వహణ కోసం ఆ నిధులు వినియోగించాలని అన్నారు. పీఎం శ్రీ, సమగ్ర శిక్ష అభియాన్, ఉపాధి హామీ నిధులను పాఠశాల అభివృద్ధి కోసం వినియోగించేందుకు ప్రణాళికలు సిద్ధం చేయాలని అన్నారు.

సమీక్షలో జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూ, డిప్యూటీ సీఎం ఆదేశాల మేరకు మధిర నియోజకవర్గం పరిధిలో ఉన్న 5 మండలాల్లో ఎంపిక చేసిన 11 ప్రభుత్వ పాఠశాలలను పైలెట్ ప్రాజెక్టు క్రింద సంపూర్ణంగా అభివృద్ధి చేయాలని అన్నారు. దీనిని ప్రత్యేక శ్రద్ధతో అమలు చేయాలని అన్నారు.

11 ప్రభుత్వ పాఠశాలలను ఎటువంటి పొరపాట్లు చేయకుండా ఆదర్శవంతంగా అభివృద్ధి చేయాలని కలెక్టర్ తెలిపారు. ప్రతి పాఠశాల ప్రత్యేక అభివృద్ధి ప్రణాళికలు తయారు చేయాలని, డిప్యూటీ సీఎం ప్రత్యేక శ్రద్ధతో చేపట్టిన కార్యక్రమంలో ఎటువంటి నిర్లక్ష్యానికి ఆస్కారం ఉండకూడదని కలెక్టర్ స్పష్టం చేశారు. స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డాక్టర్ పి. శ్రీజ మాట్లాడుతూ,

11 పాఠశాలల్లో స్కూల్ మేనేజ్మెంట్ కమిటీ ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలని అన్నారు. క్యాటగిరి 1 లో అభివృద్ధి పనులు ప్రతిపాదనలు సిద్ధం చేయాలని అన్నారు. క్యాటగిరి 2 లో ఉన్న 9 పాఠశాలల్లో చేపట్టాల్సిన అభివృద్ధి పనులను పరిశీలించి నివేదిక తయారు చేయాలని అన్నారు. ఈ సమావేశంలో జిల్లా విద్యా శాఖ అధికారి ఎస్. సత్యనారాయణ, విద్యాశాఖ ప్లానింగ్ కో ఆర్డినేటర్ రామకృష్ణ, విద్యా శాఖ ఈఈ విన్సెంట్ రావు, మండల విద్యా శాఖ అధికారులు, విద్యా శాఖ డిఈ లు, ఏఈ లు, అధికారులు పాల్గొన్నారు.

## గాంధీ కాలనీలో అభివృద్ధి పనులకు శుభారంభం

ఎమ్మెల్యే శ్రీగణేష్‌కు కాలనీ వాసుల కృతజ్ఞతలు



అక్షర విజేత, హైదరాబాద్ బ్యూరో:

నియోజకవర్గ పరిధిలోని వార్డు 4 గాంధీ కాలనీ లో ఎన్నో ఏళ్ళ నుంచి సి సి రోడ్స్, కరెంట్ స్తంభాలు,డ్రైనేజీ వ్యవస్థ సరిగా లేకపోవడం వల్ల కాలనీ వాసులు ఎన్నో ఇబ్బందులకు గురి అవుతున్నారు. కాలనీ వాసులు తాము ఎదుర్కొంటున్న, ప్రజా సమస్యను ఎమ్మెల్యే శ్రీగణేష్ దృష్టికి తీసుకురావడంతో వెంటనే సంబంధిత అధికారులతో మాట్లాడి గాంధీ కాలనీ లో ఇటీవల పనులను ప్రారంభించి త్వరితగతిన పూర్తి చేయించడంతో, కాలనీ వాసులు సంతోషంతో బుధవారం ఎమ్మెల్యే శ్రీగణేష్ ను వారి నివాసంలో కలిసి కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ మీరు నన్ను నమ్మి ఓటు వేశారని,నేను మీకు సేవ చేస్తూనే ఉంటానని, నియోజకవర్గ అభివృద్ధే లక్ష్యంగా ముందుకు సాగుతున్నానని, దానికి మీ అందరి సహకారం అవసరమని, మీరందరూ అండగా ఉంటే నియోజకవర్గాన్ని రాష్ట్రంలోనే అగ్రస్థానంలో నిలుపుతానని తెలిపారు.

## నల్లబెల్లి మండల పరిధిలో బుచ్చిరెడ్డి పల్లె గ్రామంలో లబ్ధిదారుడు సీఎంకు పాలాభిషేకం



అక్షర విజేత నల్లబెల్లి

నర్సంపేట నియోజకవర్గంలోని నల్లబెల్లి మండలం బుచ్చిరెడ్డిపల్లి గ్రామపంచాయతీ పరిధిలో ఇందిరమ్మ ఇల్లు లబ్దిదారుడు బాదావత్ మౌనిక సుమన్ రూ.5 లక్షల లబ్ధిలో భాగంగా తొలి విడతగా రూ.1 లక్ష చెక్కును స్వీకరించారు. ఈ సందర్భంగా లబ్ధిదారులు ఆనందం వ్యక్తం చేస్తూ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి, ఎమ్మెల్యే దొంతి మాధవ్ రెడ్డికి పాలాభిషేకం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ అధ్యక్షుడు చిట్యాల తిరుపతిరెడ్డి, జిల్లా నాయకుడు చార్ల శివారెడ్డి, ఎస్టీ సెల్ మండల అధ్యక్షుడు భూక్య బౌసింగ్, %చీూఖ×% నియోజకవర్గ అధ్యక్షుడు భేతి భరత్, మండల కార్యదర్శి జిల్ల మునేందర్, బీసీ సెల్ ప్రధాన కార్యదర్శి నలగొండ సుధాకర్, యువజన నాయకుడు డ్యాగాల కృష్ణ, గ్రామ పార్టీ నాయకులు భూక్య బాలాజీ, బత్తిని మహేష్, ప్రేమ్ సింగ్, సుమన్, బాదావత్ బాలాజీ, భూక్య రమేష్, భూక్య జగన్ తదితరులు పాల్గొన్నారు.

## గోలేటి ఓపెన్ కాస్ట్ లో భూములు కోల్పోతున్న సోనాపూర్ రైతులను కలిసి మాట్లాడిన కేంద్ర కార్పొరేట్ వ్యవహారాల రోడ్డు రవాణా హైవేల శాఖ సహాయ మంత్రి హర్ష మలోత్ర

రైతులకు ఎకరాకు 60 లక్షల నష్టపరిహారము
కుటుంబంలో ఒకరికి శాశ్వత ఉద్యోగం ఇవ్వాలి

అక్షర విజేత అదిలాబాద్ ప్రతినిధి:-

కొమురం భీం జిల్లాలోని రెబ్బన మండలంలోని సోనాపూర్ లో కేంద్ర కార్పొరేట్ వ్యవహారాల రోడ్డు రవాణా హైవేల శాఖ సహాయ మంత్రి శ్రీ హర్ష మల్హోత్రా జిల్లా కలెక్టర్ వెంకటేష్ దోత్రే కైరిగూడ ఓపెన్ కాస్ట్ వెళ్లేటప్పుడు సోనాపూర్ గ్రామం వద్ద ఆగి గిరిజన రైతులతో మాట్లాడుతూ వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు గోలేటి ఓపెన్ కాస్ట్ లో భూములు ఇండ్లు కోల్పోతున్న రైతులు న్యాయం చేయాలని ఓపెన్ కాస్ట్ భూములకు సింగరేణి యాజమాన్యం ఎకరాకు 60 లక్షల రూపాయల నష్టపరిహారంతోపాటు సింగరేణిలో శాశ్వత ఉద్యోగం ఇవ్వాలని, సింగరేణి యాజమాన్యం ఓపెన్ కాస్ట్ పేరుతో భూమి తీసుకుంటున్న రైతులకు ఎకరాకు భూ భారతి ప్రకారం మార్కెట్లో ఎకరాకు రూ.20లక్షలు కంటే ఎక్కడా తక్కువ లేదని గోలేటి లో రిజిస్ట్రేషన్ వేల్యూషన్ విలువ మినిమం 20 లక్షల వరకు ఉందని దానికి సింగరేణి యాజమాన్యం రెండు రెట్లు అనగా 60 లక్షలు చెల్లించాల్సి ఉన్నప్పటికీ తక్కువగా అనగా రూ.2,25,000/- లుగా భూమి విలువ చూపించి రేటు కట్టి మేము అదనంగా రెండు రెట్లు అనగా రూ.7,56,000/-లు అధికంగా ఇస్తున్నామని చెప్పి అవార్డు ప్రకటించి రైతులను మోసం చేశారు కానీ బయట మార్కెట్లో ఒక గుంట భూమి ఎకరానికి రూ.20లక్షలు ఉన్నది కానీ సింగరేణి రైతులకు ఎకరాకు రూ.7.56 లక్షలు ప్రకటించి రైతులను తీవ్ర నష్టానికి గురి చేసి మోసం చేస్తున్నారని సింగరేణి యాజమాన్యం మార్కెట్ విలువ రూ.20లక్షలు ఉన్నందున నష్టపరిహారం రెండు రెట్లు చొప్పున ఎకరానికి 60 లక్షలు ఇచ్చి కుటుంబంలో ఒకరికి సింగరేణిలో శాశ్వత ఉద్యోగం ఇవ్వాలని లేనిపక్షంలో మేము రోడ్డు మీద పడే అవకాశం ఉందని రైతులకు తగు న్యాయం చేయాలని లేనిపక్షంలో సింగరేణి భూములు ఇచ్చే ప్రసక్తే లేదని రైతులు విజ్ఞప్తి చేయడం జరిగింది ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా అధికార ప్రతినిధి కేసరి ఆంజనేయులు గౌడ్ సోనాపూర్ గ్రామ పటేల్ కొమరం దొందె రావు భీమ్ పటేల్ ధర్ము భగవంత్ రావు అరిగెల మధుకర్ గౌడ్ అసెంబ్లీ కన్వీనర్ సొల్లు లక్ష్మి రాష్ట్ర సభ్యురాలు వై కృష్ణకుమారి మండల అధ్యక్షులు రాంబాబు రామగిరి సతీష్ తదితరులు పాల్గొన్నారు.



## ప్రముఖ కవి, రచయిత తాటి కిషన్‌ను సన్మానించిన రామకోటి సంస్థ

14 పుస్తకాలను రచించిన ఆవిష్కరించిన గొప్ప ఘనత
దేశభక్తి, దైవభక్తి లోను అయన వాక్యాలు అమృతం
శ్రీరాముని పాటలు అమోఘం: రామకోటి రామరాజు



అక్షర విజేత గజ్వేల్ :

సామాజిక ఆధ్యాత్మిక దేశభక్తి అనేక స్ఫూర్తిదాయక రచనలు చేసి 14 రకాల పుస్తకాలను రచించి ఆవిష్కరించిన ప్రముఖ కవి, రచయిత తాటి కిషన్ ను బుధవారం రోజు శ్రీరామకోటి భక్త సమాజం ధార్మిక సేవా సంస్థ వ్యవస్థాపక అధ్యక్షులు రామకోటి రామరాజు సీతారాముల ఫోటో అందజేసి ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ విద్యార్థి దశనుండి తాటి కిషన్ తన రచన వ్యాసంగాన్ని కొనసాగిస్తున్నారన్నారు. తన మాతృమూర్తి అయిన బాలమ్మగారి సేద బిందువులు తన రచనకు ప్రేరణగా నిలిచాయాన్నారు. 1991లో ఉస్మానియా విశ్వ విద్యాలయం నుండి తెలుగు సాహిత్యంలో ఎం.ఏ పూర్తి చేశాడన్నారు. అప్పటి నుండి తన రచనలు కొనసాగిస్తూ ఇప్పటికి 14 రకాల అద్భుత పుస్తకాలను రచించారన్నారు. ఇతనిని ఆర్ధ కవిగా పేర్కొంటమన్నారు. ఇతని రచనలు హృదయాన్ని కదిలించే రీతిలో ఉంటాయన్నారు. తాటి కిషన్ తానే రాసి, తానే గానము చేస్తారు కాబట్టి వాగ్గేయ కారునిగా మంచి పేరుందన్నారు. బ్రతికినన్ని రోజులు సాహిత్యనికే నా జీవితం అన్న అయన మాటలు అమోఘం అన్నారు. రామకోటి సంస్థకు శ్రీరాముని కావ్యాలు ఎన్నో అందించిన ఘనత తాటి కిషన్ దే అన్నారు.

## అప్రోచ్ రోడ్డు నిర్మాణం కొరకు కలెక్టర్ కి వినతిపత్రం అందజేత



అక్షర విజేత ఖమ్మం 3టౌన్

స్థానిక సారధి నగర్ రైల్వే అండర్ బ్రిడ్జి నుండి గాంధీ చౌక్ వరకు వెళ్ళుటకు అవకాశం ఉన్న అప్రోచ్ రోడ్డు నిర్మించాలని జిల్లా కలెక్టర్ కి వినతి పత్రం అందజేసిన మాజీ కౌన్సిలర్ సింగం అంజయ్య, సిటీ కాంగ్రెస్ ఓబీసీ చైర్మన్ 46వ డివిజన్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ బాణాల లక్ష్మణ్, ఏటుకూరి కృష్ణ ప్రసాద్, 46వ డివిజన్ బీసీ సెల్ అధ్యక్షులు తుపాకుల మధు.టూ టౌన్ త్రీ టౌన్ ప్రాంతాలను అనుసంధానం చేసే రైల్వే అండర్ బ్రిడ్జ్ గుండా ప్రయాణించే ప్రయాణికుల సౌకర్యార్థం , అవసరార్థం ఒక అప్రోచ్ రోడ్డు నిర్మాణం అవసరాన్ని మంత్రి తుమ్మల నాగేశ్వరావు దృష్టికి తీసుకువెళ్లగా వెంటనే దానికి సంబంధించిన పనులకు ఆమోదం తెలిపిన మంత్రి కి 46 డివిజన్ ప్రజల తరపున కృతజ్ఞతలు తెలియజేస్తున్నాం. కలెక్టర్ ని కలిసి .అప్రోచ్ రోడ్డుకు సంబంధించిన సాధ్యాసాధ్యాలను పరిశీలించి సాధ్యమైనంత తొందరలో ఆ రోడ్డుని పునరుద్ధరించినట్లయితే ట్రాఫిక్ ఇబ్బందులు లేకుండా ప్రయాణికులు నేరుగా తమ గమ్యస్థానాలకు చేరుకునే అవకాశం ఉంటుందని కలెక్టర్ కి తెలియజేయడం జరిగింది. దానిని పరిశీలించిన కలెక్టర్ సాధ్యమైనంత తొందరగా పరిష్కరిస్తామని తెలియజేయడం జరిగింది.

# అత్యంత వైభవంగా ముగిసిన పాశుపతయాగం





**అక్షర విజేత ఖమ్మం:**

తెలంగాణ రాష్ట్ర ధూప దీప నైవేద్య అర్చక సంఘం ఆధ్వర్యంలో గత మూడు రోజులుగా నిర్వహించబడుతున్న పాశుపత యాగం బుధవారం అత్యంత వైభవంగా, మహా పూర్ణాహుతితో ముగిసింది. ఇట్టి పూర్ణాహుతి కార్యక్రమంలో కేంద్ర మాజీ మంత్రివర్యులు సముద్రాల వేణుగోపాల ఆచార్యులు పాల్గొని పూర్తి చేశారు. 33 జిల్లాల నుండి వేలాదిగా తరలి వచ్చి కార్యక్రమంను విజయవంతం చేశారు. సుమారు 2 వేల మంది పైగా అర్చకులు పాల్గొని తెలంగాణా రాష్ట్రం అభివృద్ధి పథంలో కొనసాగాలని, రాష్ట్రం ప్రథమ స్థానంలో నిలవాలని ఆకాంక్షిస్తూ ప్రభుత్వ పెద్దలను వేలాది మంది అర్చకులు ఆశీర్వదించారు. ముఖ్య అతిథిగా పాల్గొన్న సముద్రాల వేణుగోపాలచారి మాట్లాడుతూ... ధూప దీప నైవేద్య అర్చకుల న్యాయమైన కోర్కెలను ముఖ్యమంత్రి దృష్టికి తీసుకువెళ్లి అతిత్వరలో సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఇట్టి కార్యక్రమంలో ఖమ్మం జిల్లా నుండి అధ్యక్షులు మునగలేటి రమేష్ శర్మ, కార్యదర్శి మరింగంటి భార్గవ చార్యులు, కన్వీనర్ అన్నవజ్జుల ప్రసాద శర్మ, యశ్వంత్ శర్మ, నందుల ఉదయ్ శర్మ, మట్టపల్లి మల్లికార్జున శర్మ, ఇంగువ రామకృష్ణ శర్మ, కురిమేటి రామకృష్ణ శాస్త్రి, నరేంద్ర చారి, నాగేంద్ర చారీ, ఇంగువ పూర్ణానంద శర్మ, ఇంగువ సంగమేశ్వర ప్రసాద్, చిలకమర్రి స్వామి నాథన్, చిలుకూరి నాగమూర్తి, ఉమేష్ బాజీపేయి, బుర్ర సుందర్ కుమార చార్యులు, తెరల భాను ప్రసాద్ శర్మ పాల్గొన్నారు.

## మహేశ్వరం అసెంబ్లీ కాంగ్రెస్ పార్టీ ఆర్గనైజటినల్ కోఆర్డినేటర్ గా స్వర్ణగంటి సుభాష్

**నియామక పత్రం అందించిన కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి కిచ్చన్న గారి లక్ష్మారెడ్డి**



**అక్షర విజేత మహేశ్వరం**

కాంగ్రెస్ పార్టీ మహేశ్వరం నియోజకవర్గ బాధ్యులు కిచ్చన్న గారి లక్ష్మారెడ్డి,మహేశ్వర గ్రామానికి చెందిన స్వర్ణగంటి సుభాష్ గారిని (మహేశ్వరం అసెంబ్లీ కన్స్టిట్యూన్సీ కాంగ్రెస్ పార్టీ ఆర్గనైజషనల్ కో.ఆర్డినేటర్ ) కాంగ్రెస్ పార్టీ మహేశ్వరం నియోజకవర్గ సంస్థాగత సమన్వయకర్తగా నియమిస్తూ మంగళవారం నాడు నియామక పత్రాన్ని ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా స్వర్ణ గంటి సుభాష్, మాట్లాడుతూ లక్ష్మారెడ్డి, నాపట్ల నమ్మకంతో అప్పగించిన ఈ బాధ్యతను చిత్తశుద్ధితో నిర్వహిస్తానని, పార్టీ సంస్థగత నిర్మాణంలో ప్రయత్న లోపం లేకుండా కృషి చేస్తానని పార్టీ సిద్ధాంతాలకు కట్టుబడి పనిచేస్తానని అన్నారు. నన్ను గుర్తించి పార్టీలో మరింత బాధ్యతాయుతంగా పనిచేయడానికి నాకు ఇచ్చిన ఈ అవకాశానికి లక్ష్మారెడ్డి,కి కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఏనుగు జంగారెడ్డి, ఆవుల యాదయ్య,మహేశ్వరం గ్రామ శాఖ అధ్యక్షుడు బంగారుగళ్ల లాజర్, గదగూటి జంగయ్య, చేపంగి ప్రవీణ్, కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు,

## పేదింటి ఆడబిడ్డ పెళ్లికి ఆర్థిక సహాయం అందించిన లక్ష్మణ్



**అక్షర విజేత ఖమ్మం:-**

ఖమ్మం నగరంలోని 3 టౌన్ ప్రాంతం 46వ డివిజన్ లో నివసిస్తున్న పేదింటి బిడ్డ మాదాసు శ్రీను ,కళ్యాణి ల కుమార్తె సింధు వివాహానికి సిటీ కాంగ్రెస్ ఓబీసీ చైర్మన్ బాణాల లక్ష్మణ్ తన వంతు సహాయంగా 5000/బి రూపాయలను ఆ కుటుంబానికి అందించి తన దాతృత్వాన్ని చాటుకున్నారు. ఈ విధంగా పేద వారికి, ఆపదలో ఉన్న వారికి మీకు అండగా నేనున్నానంటూ ఆపద లో ఉన్న వారికి ఆర్థిక సహాయం అందిస్తూ 46 వ డివిజన్ ప్రజల కష్ట సుఖాలలో పాలుపంచుకుంటూ ఆ డివిజన్ ప్రజలకు ఆపద్బాంధవుడు లా నిలుస్తున్న బాణాల లక్ష్మణ్ ను డివిజన్ ప్రజల అభినందనలతో పాటు పెద్దలు ఆశీర్వదిస్తున్నారు. నిత్యం ప్రజా క్షేత్రం లో ఉంటూ గెలుపోటములతో సంబంధం లేకుండా ఆ పార్టీ ఈ పార్టీ అనే తారతమ్యాలు లేకుండా సమస్య ఎక్కడుంటే అక్కడకు నేరుగా వెళ్లి పరిష్కరించే అరుదైన నాయకుడు గా పేరు తెచ్చుకున్నారు బాణాల లక్ష్మణ్. అదే విధంగా డివిజన్ పెద్దలు సిపిఐ సీనియర్ నాయకులు జెట్ట కృష్ణయ్య వెయ్యి రూపాయలు అందచేశారు. ఈ కార్యక్రమంలో డివిజన్ బీసీ సెల్ అధ్యక్షులు తుపాకుల మధు, డివిజన్ కాంగ్రెస్ నాయకులు ఎమ్మా రామ కృష్ణ, మేకల అశోక్ యాదవ్, పూసా నాగేశ్వరరావు, వెంకటేశ్వర రావు, సింగారపు మమత మాదాసు కవిత తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు మాధగోని జంగయ్య గౌడ్ కు శుభాకాంక్షల వెలువ

**జన్మదిన వేడుకలలో కాంగ్రెస్ పార్టీ నాయకులు.**



**అక్షర విజేత, ఇబ్రహీంపట్నం :-**

మంచాల మండల కేంద్రంలో ఇబ్రహీంపట్నం నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు మాధగోని జంగయ్య గౌడ్ జన్మదిన వేడుకలలు ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా ఆయనకు మండల కాంగ్రెస్ నాయకులు పెద్ద ఎత్తున శుభాకాంక్షలు తెలిపిశాలువాలతో ఘనంగా సన్మానించింది జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. మంచాల మండల కాంగ్రెస్ పార్టీ కిసాన్ సెల్ అధ్యక్షుడు కావాలి బుగ్గ రాములు ముదిరాజ్ ఈ సందర్భంగా మాట్లాడుతూమాధగోని జంగయ్య గౌడ్ రాజకీయంగా ఇంకా ఎదిగి ప్రజా సేవ చేయాలి ఇలాంటి జన్మదిన వేడుకలు రాబోయేరోజులలో ఇంకా మరెన్నో ఘనంగా జరుపుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ సహకార బ్యాంక్ డైరెక్టర్ జేనిగే వెంకటేష్ యాదవ్, ఆరుట్ల మాజీ ఎంపీటీసీ కావాలి శ్రీనివాస్ ముదిరాజ్, కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకుడు వెదిరే వెంకట రమణారెడ్డి, మంచాల మండలం ఎస్టి సెల్ నాయకుడు నేనావత్ శ్రీనివాస్ నాయక్, ఇబ్రహీంపట్నం మండల కాంగ్రెస్ పార్టీ నాయకుడు గోరేంకల నంద కుమార్ ముదిరాజ్, మంచాల మండల మైనార్టీ నాయకులు యండి ఇబ్రహీం, యండి.అష్రఫ్ తదితరులు పాల్గొన్నారు.

## ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనులను త్వరితగతిన పూర్తిచేయాలి పరకాల ఎంఎల్ఏ రేవూరి..!



**అక్షర విజేత, పరకాల/ హనుమకొండ**

బుధవారం పరకాల పట్టణ కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం నందు పరకాల టౌన్ తోపాటు మండలాల పరిధిలోని ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణంపై అధికారులు, ఇందిరమ్మ కమిటీ సభ్యులతో కలిసి పరకాల శాసనసభ్యులు రేవూరి ప్రకాశ్ రెడ్డి సమావేశాన్ని నిర్వహించారు. అనంతరం గ్రామాలు, వార్డుల వారిగా ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పురోగతిపై అధికారులు,ఇందిరమ్మ కమిటీ కలిసి సమీక్షించారు. ఇల్లు లేని ప్రతి నిరుపేద కుటుంబానికి ఇందిరమ్మ ఇల్లు ఇవ్వాలనే లక్ష్యంతో కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు. అర్హులైన ప్రతి పేదవారికి ప్రాధాన్యత క్రమంలో ఇందిరమ్మ ఇండ్లను దశలవారీగా మంజూరు చేస్తామని అన్నారు. మంజూరైన లబ్ధిదారులు నిర్మాణ పనులను త్వరితగతిన పూర్తి చేసుకుంటే అదనంగా ఆ గ్రామానికి ఇందిరమ్మ ఇండ్లను మంజూరు చేస్తామన్నారు. ఇండ్ల నిర్మాణం పూర్తి చేసుకున్న వారికి దశలవారీగా బిల్లులను కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం ఇస్తుందన్నారు. ప్రభుత్వం సూచించిన నిబంధనల మేరకు ఇందిరమ్మ ఇండ్లను నిర్మించుకోవాలని అన్నారు. కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వంలో పేదింటి వాడి సొంతకాల నెరవేరుతుందని, ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులు మహిళా సంఘాల ద్వారా రుణాలు తీసుకోవచ్చని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో అధికారులు నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ఎర్ర జెండా పార్టీకి ఎనలేని అభిమాని సోమనబోయిన వెంకటేశ్వర్లు ఆకస్మిక మృతి

**ఆచివర కొరకు ఎర్ర జండా ను అంటి పెట్టుకుని ఉన్న సోమన బోయిన వెంకటేశ్వర్లు . సిపిఎం ఖమ్మం జిల్లా కార్యదర్శి నున్నా నాగేశ్వరరావు.**

**అక్షర విజేత ఖమ్మం 3టౌన్:-**

చివరివరకు ఎర్రజెండాని అంటిపెట్టుకొని ఉన్న సోమనబోయిన వెంకటేశ్వర్లు అని సిపిఎం ఖమ్మం జిల్లా కార్యదర్శి నున్నా నాగేశ్వరరావు అన్నారు. ఈరోజు ఉదయం 9 గంటలకు అకస్మాత్తుగా ఇంట్లో జారిపడి ఆ కాలం మరణం చెందినారు. ఈ విషయం తెలుసుకున్న పార్టీ ఖమ్మం జిల్లా కార్యదర్శి నున్నా నాగేశ్వరరావు సోమనబోయిన వెంకటేశ్వర్లు భౌతిక కాయంపై సిపిఎం జెండాను కప్పి నివాళులు అర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ సోమన బోయిన వెంకటేశ్వర్లు వ్యవసాయ మార్కెట్ లో దడవాయిగా పనిచేస్తూ అక్కడ దడవాయి కార్మికులలో దడవాయి నాయకుడిగా పనిచేశారు దడవాయి సమస్యలపై అనేక పోరాటాలు చేయడం జరిగింది. సిపిఎం పార్టీని దడవాయి సంఘంలో అభివృద్ధి చేయడం కోసం ఎనలేని కృషి చేయడం జరిగింది. స్థానికంగా కూడా సిపిఎం పార్టీ సభ్యునిగా ఎన్నో సమస్యలపై పోరాటాలలో చాలా చురుకుగా పాల్గొనేవాడు 75 ఏళ్ల వయసులో అప్పుడు కూడా పార్టీ అంటే ఎనలేని అభిమానం చూపిస్తూ యువకుడి లాగా పార్టీ లో పనిచేసేవాడు. ఆయనకు ఈ సందర్భంగా ఘనంగా నివాళులర్పించడం జరిగింది. వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో సిపిఎం ఖమ్మం డివిజన్ కార్యదర్శి వై విక్రమ్, సిపిఎం ఖమ్మం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు యర్రా శ్రీనివాసరావు, మాదినేని రమేష్, తుమ్మ విష్ణువర్ధన్ రెడ్డి, సిపిఎం ఖమ్మం త్రీ టౌన్ కార్యదర్శి భూక్యా శ్రీనివాసరావు, సిపిఎం ఖమ్మం త్రీ టౌన్ కార్యదర్శి వర్గ సభ్యులు వజేనేపల్లి శ్రీనివాసరావు, యర్రా గోపి, చాంబర్ ఆఫ్ కామర్స్ ప్రధాన కార్యదర్శి మెంతుల శ్రీశైలం,బండారు వీరబాబు,, షేక్ సైదులు, బండారు వీరబాబు, పత్తిపాక నాగ సులోచన, మద్ది సత్యం,యర్రా మల్లికార్జున్, సోమవరపు సుధీర్, బండారు యాకయ్య, షేక్ హిమామ్,యర్రా రంజిత్, శీలం వీరబాబు, వేల్పుల నాగేశ్వరరావు, పాశం సత్యనారాయణ, గబ్బేటి పుల్లయ్యచీకటిమల్ల శ్రీనివాసరావు, పోతురాజు జార్జి,రంగు హనుమంతా చారి, సారంగి పాపారావు,యర్రా నగేష్, కొట్టే అలివేలు, పత్తిపాక రమేష్, తదితరులు పాల్గొన్నారు.



## హైదరాబాద్ క్రికెట్‌ను భ్రష్టు పట్టించిన రాజకీయ నాయకులు

**హెచ్.సి.ఏ పై టిసిఏ నేతల తీవ్ర ఆరోపణలు**

**అక్షర విజేత, హైదరాబాద్ బ్యూరో:**



తెలంగాణ క్రికెట్ అసోసియేషన్ అధ్యక్షుడు యెండల లక్ష్మీనారాయణ హైదరాబాదు క్రికెట్ అసోసియేషన్ పై తీవ్ర ఆరోపణలు గుప్పించారు. గత ఐదేళ్లుగా కేసీఆర్ కుటుంబం, ముఖ్యంగా కేటీఆర్, కవిత, హరీష్ రావు వ్యవహారాల్లో నేరుగా జోక్యం చేసుకున్నారని, అధికారాన్ని అడ్డం పెట్టుకొని నిధులను దుర్వినియోగం చేశారని పేర్కొన్నారు. హెచ్.సి.ఏ అధ్యక్షుడు జగన్మోహన్ ఎన్నికకు కూడా పాలక కుటుంబమే కారణమని, ఆయన గెలిచిన వెంటనే ఈ విజయాన్ని కేసీఆర్ కుటుంబానికి అంకితం చేయడమే ఇందుకు నిదర్శనమన్నారు. కేటీఆర్ బామ్మర్ది రాజు పాకాల కంపెనీ ద్వారా ఐపీఎల్ టికెట్లను విక్రయించారని ఆరోపించారు. టిసిఏ సెక్రటరీ గురువా రెడ్డి మాట్లాడుతూ, రాష్ట్రవ్యాప్తంగా ఉన్న క్లబ్బుల్లో పెద్ద ఎత్తున అవినీతి జరిగిందని, ప్రతి జిల్లాలోని ఎస్పీలకు ఫిర్యాదులు చేసామని తెలిపారు. క్రికెట్‌కు రాజకీయాలు కలుపుకోవడం వల్లే తెలంగాణ క్రికెట్ అసోసియేషన్‌కు గుర్తింపు పెండింగ్‌లో ఉన్నదని విమర్శించారు. వంకా ప్రతాప్, జాన్ మనోజ్ వంటి వ్యక్తులు వెనుకుండి వ్యవహారాలను నడిపిస్తున్నారని, కోట్ల రూపాయల అవినీతిలో వీరి ప్రమేయం ఉందని తెలిపారు. గురువారం ఉదయం 11:30 గంటలకు సిఐడి కార్యాలయంలో పూర్తి ఆధారాలతో ఫిర్యాదు చేయనున్నట్టు ప్రకటించారు.

## మానవ అక్రమ రవాణా నిర్మూలనకు సహకరించాలి




**అక్షర విజేత నారాయణపేట జిల్లా/మక్తల్**

మానవ అక్రమ రవాణా నిర్మూలనకు ప్రతి ఒక్కరూ సహకారం అందించాలని విజన్ %గా2జీ% ఆర్గనైజేషన్ కమ్యూనిటీ మొబైలైజర్ రమేష్ తెలిపారు. బుధవారం మక్తల్ రైల్వే స్టేషన్లో ఈ అంశం పై ప్రత్యేక అవగాహన కార్యక్రమం ఏర్పాటు చేశారు పిల్లల అక్రమ రవాణా పట్ల అప్రమత్తంగా ఉండాలని చైల్డ్ హెల్ప్ లైన్ నంబర్ 1098 లేదా 1800-1027-222 టోల్ ఫ్రీ నెంబర్ కు సమాచారం అందించాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో స్టేషన్ మాస్టారు మరియు ఇతరులు పాల్గొన్నారు..

## ఘనంగా సమీర్ జన్మదిన వేడుకలు

**అక్షర విజేత గజ్వేల్:**




సిద్ధిపేట జిల్లా గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపల్ తాజా మాజీ కౌన్సిలర్ సహనాజ్ సమీర్ సేవలు అభినందనీయం అని మర్కూక్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు తాండ కనకయ్య గౌడ్ అన్నారు.బుధవారం రోజు సిద్దిపేట జిల్లా గజ్వేల్ లో కాంగ్రెస్ పార్టీ యువ నాయకుడు సమీర్ జన్మదిన వేడుకలు పాములపర్తి తాజా మాజీ సర్పంచ్ తిరుమల్ రెడ్డి,అభిమానుల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు కన్న యాదవ్,కప్ప భాస్కర్ పాల్గొని ఈ సందర్భంగా మాట్లాడుతూ కాంగ్రెస్ నాయకులు సమీర్ జన్మదినం సందర్భంగా వారిని శాలువాతో సత్కరించి జన్మదిన శుభాకాంక్షలు తెలపడం జరిగిందని రాబోయే రోజుల్లో ఉన్నత పదవులు స్వీకరించాలని కోరుకోవడం జరిగిందని అన్నారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు సుధాకర్ గౌడ్,నరేష్,బాబా గౌడ్,కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# మైలార్దేవరంపల్లి గ్రామానికి వ్యవసాయ పరికరాలు మంజూరు

**డిఆర్డిఓ ప్రాజెక్టు అధికారి సతీష్ రెడ్డి, ఎంపిడిఓ కేశబోయిన వినయ్ కుమార్**



**అక్షరవిజేత, వికారాబాద్ ప్రతినిధి**

మైలార్దేవరంపల్లి గ్రామానికి వ్యవసాయ పరికరాలకు 25 లక్షలు మంజూరు అయ్యాయని డిఆర్డిఓ సత్తా ష్ రెడ్డి, ఎంపిడిఓ కేశబోయిన వినయ్ కుమార్ అన్నారు. బుధవారం వికారాబాద్ మండల పరిధిలోని మైలార్దేవరంపల్లి గ్రామంలో పంచాయతీ కార్యదర్శి జనంపల్లి సరితా రెడ్డి, క్షేత్రపాలకుడు గాలయ్య, గూనిపాండు సామల పాండురంగారెడ్డి, సంగనగారి నారాయణరెడ్డి, అర్ధ కనకారెడ్డి, అర్ధ ఈశ్వర్ రెడ్డి,వీరేశం ఆధ్వర్యంలో రైతులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, వ్యవసాయ పరికరాలు బ్యాటరీస్ ప్రేయర్ టార్పాలిన్ రైన్ గన్ స్ప్రేయర్స్ స్ప్రింకర్స్ పివిసి పైపులు సోలార్ కిట్ తైవాన్ పంప్ పవర్ లీడర్స్ తదితర పరికరాలు కొనుగోలుకు 25 శాతం రైతు వాటాతో 75 శాతం సబ్సిడీ లభిస్తుందని అన్నారు. అర్హులైన రైతులు 44 వేల రూపాయలు ఒక్కొక్క రైతు డిడి కట్టి గ్రామపంచాయతీ కార్యదర్శి శనివారం వరకు అందజేయాలని సూచించారు. సోమవారం మేము వచ్చి ఆ డీడీలను తీసుకుంటామని సభాముఖంగా తెలిపారు. నిర్దేశించిన రూపాయలను కచ్చితంగా డిడి తీసి పంచాయతీ కార్యదర్శికి ఇవ్వాలని సూచించారు.

# గ్రామపంచాయతీలో ఉపాధి హామీ పనులపై సామాజిక తనిఖీ గ్రామసభ



**అక్షర విజేత నల్లబెల్లి**

మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకంలో భాగంగా 2024-25 ఆర్థిక సంవత్సరంలో చేపట్టిన పనులపై నల్లబెల్లి గ్రామపంచాయతీలో 17వ విడత సామాజిక తనిఖీ గ్రామసభను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఫీల్డ్ అసిస్టెంట్ మధు, పంచాయతీ కార్యదర్శి ధర్మేందర్, టెక్నికల్ అసిస్టెంట్ నరేష్, జూనియర్ ఇంజనీర్ రాజు, అదనపు ప్రోగ్రాం అధికారి వెంకట్ నారాయణ, సామాజిక తనిఖీ బీఆర్పి సురేష్, గ్రామ స్పెషల్ ఆఫీసర్ ముప్పు కృష్ణ (ఎంఆర్ఓ), పంచాయతీ సిబ్బంది, గ్రామస్తులు పాల్గొన్నారు.ఈ ఆర్థిక సంవత్సరంలో వేతనాలకుగా రూ.21,25,560, సామగ్రికి రూ.15,681 ఖర్చుచేసి మొత్తం రూ.21,41,241 వ్యయం చేసినట్లు అధికారులు తెలిపారు. ఇందులో రెండు నర్సరీలు, ఫిష్ పాండ్, ఫామ్ పాండ్, ఆయిల్ ఫామ్, మునగ తోట, అలాగే వెంకటపాలెం చెరువు, గుట్టచెరువు, రేగులకుంటలలో పూడికతీత పనులు చేపట్టినట్టు పేర్కొన్నారు.సామాజిక తనిఖీల్లో భాగంగా ఇంటింటికీ వెళ్లి పనిచేసిన కూలీల వివరాలు సేకరించి, వారు వాస్తవంగా పని చేశారా, వేతనం అందిందా వంటి అంశాలను పరిశీలించారు. కూలీలకు ఉపాధి హామీ పథకంపై అవగాహన కల్పించడంలో గ్రామసభ ప్రధాన పాత్ర పోషించింది.

# ఎమ్మెల్యే డాక్టర్ భూపతిరెడ్డిని కలిసిన జిల్లా కురుమ సంఘ సభ్యులు



**అక్షర విజేత, నిజామాబాద్ ప్రతినిధి :**

నిజామాబాద్ రూరల్ ఎమ్మెల్యే డాక్టర్ రేకులపల్లి భూపతి రెడ్డిని బుధవారం జిల్లా కురుమ సంఘ అధ్యక్షులు కేశ వేణు ఆధ్వర్యంలో మర్యాదపూర్వకంగా కలిసి, పూల గుచ్ఛం ఇచ్చి సన్మానించారు. బుధవారం నిజామాబాద్ రూరల్ నియోజకవర్గ క్యాంప్ కార్యాలయంలో రూరల్ ఎమ్మెల్యేని జిల్లా కురుమ సంఘ సభ్యులు కలిసి ఎమ్మెల్యేకు పలు సమస్యలు విన్నవించారు. ఈ సందర్భంగా కురుమ విద్యార్థుల కొరకు ముబారక్ నగర్ లోని సర్వేనెంబర్ 81 భూమిలో హాస్టల్ భవన స్థలం కోసం 2000 గజాల భూమిని కేటాయించాలని నిజామాబాద్ రూరల్ ఎమ్మెల్యే డాక్టర్ భూపతిరెడ్డిని కోరారు. ఎమ్మెల్యే భూపతిరెడ్డి సానుకూలంగా స్పందించారాని కురుమ సంఘం జిల్లా అధ్యక్షులు కేశవేణు అన్నారు. ఎమ్మెల్యేను కలిసిన వారిలో కురుమ సంఘం జిల్లా నాయకులు దండు నరసయ్య, గోపరి లక్ష్మణ్, మోహన్, తిరుమనపల్లి అర్సపల్లి గంగన్న, కసాల శీను, మేతిరాజు, అగ్గు మల్లయ్య, కురుమ సంఘ యువజన కమిటీ గణేష్, తిరుపతి,భూమన్న, ప్రభాకర్ తదితరులు ఉన్నారు.

# కస్తూర్బా గాంధీ పాఠశాలలో పోలీసు భరోసా అవగాహన కల్పించిన పోలీసులు

**హుజూర్నగర్ సర్కిల్ ఇన్స్పెక్టర్ చలమంద రాజు**

**అక్షర విజేత గరిడేపల్లి**

గరిడేపల్లి మండల పరిధిలోని కస్తూర్బా గాంధీ బాలికల పాఠశాలలో పోలీస్ శాఖ ఆధ్వర్యంలో "పోలీసు భరోసా" కార్యక్రమం బుధవారం నిర్వహించబడింది. ఈ కార్యక్రమానికి హుజూర్నగర్ సర్కిల్ ఇన్స్పెక్టర్ చరమంద రాజు ముఖ్య అతిథిగా హాజరై విద్యార్థినులకు విస్తృత అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, కస్తూర్బా గాంధీ పాఠశాల స్థాపన లక్ష్యం పేద మరియు వెనుకబడిన తరగతుల బాలికలకు ఉత్తమ విద్య అందించడమేనని పేర్కొన్నారు. విద్యార్థినులు చదువుపై ఆసక్తి చూపించి క్రమశిక్షణతో కూడిన జీవితం గడపాలని సూచించారు. సమాజంలో మహిళల ప్రాధాన్యత ఎంతో ఉందని, వారు మానసికంగా ధైర్యంగా ఉండాలని పిలుపునిచ్చారు.వారు గుడ్ టచ్, బ్యాడ్ టచ్ వంటి అంశాలపై స్పష్టత ఇచ్చి, చిన్నప్పటి నుంచే బాలికలు తమ సురక్షిత పరిధిని అర్థం చేసుకోవాలన్నారు. చదువుతో పాటు సామాజిక అంశాలపై అవగాహన, మంచి స్నేహితులతో కలిసిమెలిసి ఉండడం, ఇబ్బందులను ఉపాధ్యాయులకు తెలియజేయడం వంటి విషయాలపై వివరంగా మాట్లాడారు.విద్యార్థినులు చదువుకునే వయస్సులో ప్రేమ వంటి ఆకర్షణలకు లోనై భవిష్యత్తును నాశనం చేసుకోవద్దని, ఆత్మహత్యల ధోరణిని వీడాలని, ఏవైనా వేధింపులు ఎదురైతే వాటిపై ధైర్యంగా ఫిర్యాదు చేయాలని సూచించారు.



అలాగే, వారు తమ లక్ష్యాలను స్పష్టంగా ఎంచుకుని కష్టపడి చదివి భవిష్యత్తు పునాది వేసుకోవాలని, తల్లిదండ్రులకు, ఉపాధ్యాయులకు, పాఠశాలకు మంచి పేరు తెచ్చేలా ప్రవర్తించాలన్నారు. బాలికల రక్షణ చట్టాలు, షీ టీమ్స్, పోలీసు శాఖ లక్ష్యాలు గురించి వివరించారు.ఈ కార్యక్రమంలో గరిడేపల్లి %ూ×% చలికంటి నరేష్, కస్తూర్భ స్కూల్ ఎస్ఓ శైలజ, 9 మంది మహిళా కానిస్టేబుళ్లు, పోలీసులు, విద్యార్థినులు పాల్గొన్నారు.

# గవర్నర్ కి ఘన స్వాగతం పలికిన రూరల్ ఎమ్మెల్యే భూపతి రెడ్డి



**అక్షర విజేత, నిజామాబాద్ ప్రతినిధి :**

తెలంగాణ రాష్ట్ర గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ బుధవారం తెలంగాణ విశ్వవిద్యాలయ స్నాతకోత్సవ వేడుకలలో పాల్గొనేందుకు ముఖ్య అతిథిగా నిజామాబాదుకు విచ్చేసిన సందర్భంగా, నిజామాబాద్ రూరల్ ఎమ్మెల్యే డాక్టర్ రేకులపల్లి భూపతి రెడ్డి గవర్నర్ కి పుష్పగుచ్ఛంతో ఆత్మీయంగా స్వాగతం పలికారు. ఈ సందర్భంగా గవర్నర్ జిల్లాలో జరుగుతున్న అభివృద్ధి కార్యక్రమాలపై కలెక్టర్ కార్యాలయంలో సమీక్ష నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రైతు కమిషన్ సభ్యులు గడుగు గంగాధర్, ఉర్దూ అకాడమీ చైర్మన్ తహెర్ బిన్ హుందాన్, జిల్లా కలెక్టర్, పోలీస్ ఉన్నతాధికారులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

# ఉన్నతాధికారులు స్పందించి న్యాయం చేయాలి

**మా పట్టా భూమిలో నుండి దౌర్జన్యంగా మట్టినీ తరలిస్తున్న వైనం**
**ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేసిన పట్టించుకోవడం లేదు**
**బాధిత రైతు మహమ్మద్ ఖలీల్**

**అక్షరవిజేత, వికారాబాద్ ప్రతినిధి**

వికారాబాద్ జిల్లా ధారూర్ మండల పరిధిలోని అంతారం గ్రామానికి చెందిన అధికార పార్టీ నాయకుడు, అతని అనుచరులు కలిసి తన భూమిలో అక్రమంగా మట్టి తవ్వకాలు జరుపుతున్నారని రైతు మహమ్మద్ ఖలీల్ ఆరోపించారు.బుధవారం వికారాబాద్ జిల్లా కేంద్రంలో ఎంఐఎం నాయకులతో కలిసి సర్పం పల్లి గ్రామానికి చెందిన మహమ్మద్ ఖలీల్ మీడియా సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ధరూర్ మండలం అంతారం గ్రామంలో గల సర్వే నెంబర్ 29,30,31,33,40,42 లలో 35 ఎకరాలు భూమిని గతంలో కొనుగోలు చేశానని అన్నారు.మా భూమిలో అక్రమంగా అధికార పార్టీ నాయకుడు పట్లోళ్ల రఘువీర రెడ్డి సర్వేనెంబర్ 30, 33లలో ఎకర 20 గుంటలలో మైనింగ్ జరుపుతూ మమ్మల్ని ఆయన అనుచరులతో కలిసి బెదిరిస్తున్నారని ఆవేదనను వ్యక్తం చేశారు. ఇట్టి విషయం ధరూర్ సర్కిల్ ఇన్స్పెక్టర్ కు ఫిర్యాదు చేసిన పట్టించుకోక పోవడంతో జిల్లా కలెక్టర్, జిల్లా ఎస్పీ, మైనింగ్ అధికారులకు ఫిర్యాదు చేశానని అన్నారు.ఉన్నతాధికారులు స్పందించడం లేదని, అధికార పార్టీ నాయకులకు అండగా నిలుస్తున్నారని అన్నారు.ఇప్పటివరకు అక్రమ మైనింగ్ తవ్వకాలు ఆపడం లేదని, మండల తహసిల్దార్ కు పోలీసులకు ఫిర్యాదు చేసిన పట్టించుకోవడంలేదని ఆయన ఆరోపించారు. ఉన్నతాధికారులు వెంటనే స్పందించి మైనింగ్ మాఫియా నుండి తన భూమి తనకు అప్పగించాలని ఆయన అన్నారు. త్వరలో రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, శాసనసభాపతి గడ్డం ప్రసాద్ కుమార్ దృష్టికి తీసుకెళ్లి తమకు న్యాయం జరిగే వరకు పోరాడుతామని అన్నారు. ఈ మీడియా సమావేశంలో న్యాయవాది రవికుమార్, ఎంఐఎం నాయకులు మహమ్మద్ అలీమ్, ఇబ్రహీం, అలీముద్దీన్ తదితరులు పాల్గొన్నారు.



# పొంగిలేటి శ్రీనివాస్ రెడ్డి పై అనుచిత వ్యాఖ్యలు చేస్తే చూస్తూ ఊరుకోం

**ఖమ్మం జిల్లా కాంగ్రెస్ కమిటీఎస్సీ సెల్ కన్వీనర్ జంగం లక్ష్మీనారాయణ**

**అక్షర విజేత ఖమ్మం:ఃః-**



తెలంగాణ రాష్ట్ర మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి పై అనుచిత వ్యాఖ్యలు చేస్తే చూస్తూ ఊరుకోమ్జగదీష్ రెడ్డి పొంగులేటి శ్రీనివాసరెడ్డి పై చేసిన వ్యాఖ్యలను ఖండించిన ఖమ్మం జిల్లా కాంగ్రెస్ కమిటీ ఎస్సీ సెల్ కన్వీనర్ జంగం లక్ష్మీనారాయణ.సూర్యాపేట ఎమ్మెల్యే జగదీష్ రెడ్డి రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి పై చేసిన వ్యాఖ్యలపై మండిపడ్డారు ఖమ్మం జిల్లా కాంగ్రెస్ కమిటీ ఎస్సీ సెల్ కన్వీనర్ జంగం లక్ష్మీనారాయణ. పది మంది మేలు కోసం తపించే వ్యక్తి పొంగుగులేటి శ్రీనివాసరెడ్డి అన్నారు. ప్రభుత్వం నుంచి వందల కోట్ల రూపాయలు నిధులతో పాలేరు నియోజకవర్గాన్ని సస్యశ్యామలం చేసేందుకు ఆయన కృషిచేస్తున్నారన్నారు.నియోజకవర్గంలో మరణించిన వారి కుటుంబాలకు ఆర్థిక సాయం చేస్తున్న మహోన్నత వ్యక్తి శ్రీనివాస రెడ్డి అని ఆయన కొనియాడారు.ఆయన ఎదుగుదల చూసి ఓర్వలేక ఆయనపై ఇష్టం వచ్చినట్లు మాట్లాడుతున్నారని ఆగ్రహం వ్యక్తంచేశారు.రాష్ట్ర ప్రజలకు పొంగులేటి శ్రీనివాసరెడ్డి మంచితనం గురించి తెలుసని మరోసారి ఇలాంటి వ్యాఖ్యలు చేస్తే తీవ్ర పరిణామాలు ఎదుర్కోవాల్సి వస్తుందని ఆయన హెచ్చరించారు.

# 2025 పిఆర్టియూ సభ్యత్వ నమోదు

**పి అర్ టి యూ తోనే ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారం**



**అక్షరవిజేత, ఏర్గట్ల :**

2025 సంవత్సరానికి పి అర్ టి యూ సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని జడ్.పి.హెచ్.ఎస్ ఏర్గట్ల పాఠశాలలో జిల్లా అధ్యక్షులు మోహన్ రెడ్డి మరియు ప్రధాన కార్యదర్శి కిషన్ ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది.ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు మోహన్ రెడ్డి,కిషన్ లు మాట్లాడుతూ ఉపాధ్యాయులకు సంబంధించినటువంటి ట్రాన్ఫర్లు , పదోన్నతులపై సీఎం రేవంత్ రెడ్డి తో చర్చించడం జరిగిందని త్వరలోనే ఉపాధ్యాయులు కోరుకునే విధంగా ఆదేశాలు జారీ అవుతాయని, ప్రత్యేక అంశం ఐన 2003 డి ఎస్ సి ఉపాధ్యాయులకు ఓ పీ ఎస్ కి సంబంధించి క్యాబినెట్ కమిటీ తో చర్చించడం జరిగిందని ఫైల్ ఫైనాన్స్ సెక్రటరీ రాయ రవి దగ్గర ఉందని, త్వరలోనే వారు కోరుకున్న విధంగా న్యాయం జరుగుతుందని, అలాగే రానున్న రోజుల్లో ప్రభుత్వ మానిఫెస్టో లో పెట్టిన సిపిఎస్ రద్దు పిఅర్ టీయూ బాధ్యత అని పూర్తి హామీ ఇవ్వడం జరిగింది. ప్రభుత్వంతో జరిగిన చర్చల విధముగా జడ్ పిఫ్ కి సంబంధించిన పెండింగ్లో ఉన్న బడ్జెట్ రిలీజ్ కానుందనీ పి.అర్.టి.యూ అందరినీ కలుపుకొని అన్ని కేటగిరీల ఉపాధ్యాయుల సంక్షేమానికి కృషి చేస్తున్న ఏకైక పెద్ద సంఘం అని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఏర్గట్ల మండల అధ్యక్షులు బి.కృష్ణ ప్రసాద్ ప్రధాన కార్యదర్శి జి.రాజశేఖర్ రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు దశందర్, గటాడి భాస్కర్, రాష్ట్ర ఉపాధ్యక్షులు రాజేందర్, జిల్లా కార్యదర్శి సాదుల గంగాధర్, మండల అసోసియేట్ అధ్యక్షులు మైసాల సుధాకర్ ,మండల కార్యదర్శి ఇమాముద్దీన్, మహిళా ఉపాధ్యక్షురాలు మమత ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

అక్షర విజేత
గురువారం 17, జులై 2025


# వడ్డీలేని రుణాలు రెండు కోట్ల 50లక్షల విలువైన చెక్కుల పంపిణీ చేసిన మంత్రి పొంగులేటి

## గ్రామీణ మహిళలలో ఉత్సాహం నింపిన పండుగ కార్యక్రమం





**అక్షర విజేత దమ్ముపేట**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా దమ్మపేట మండలంలో నియోజకవర్గ ఎమ్మెల్యే జారే ఆదినారాయణ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో , కాంగ్రెస్ ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఇందిరా మహిళా శక్తి కార్యక్రమం డ్వాక్రా మహిళలకు వడ్డీ లేని రుణాల అశ్వారావుపేట నియోజకవర్గంలోని దమ్మపేట మండలం మందలపల్లి గిరిజన బాలుర జూనియర్. కళాశాలలో ఓ అద్భుతమైన కార్యక్రమం ఘనంగా నిర్వహించబడింది.

ఈ కార్యక్రమంలో. అశ్వారావుపేట, దమ్మపేట, ములకలపల్లి, చంద్రుగొండ, అన్నపురెడ్డిపల్లి మండలాల నుండి వచ్చిన డ్వాక్రా మహిళలు వేలాదిగా పాల్గొన్నారు. డ్వాక్రా మహిళల సాంస్కృతిక ప్రతిభకు ప్రాధాన్యతను ఇస్తూ సాంస్కృతిక ప్రదర్శనలు, ఆటల పోటీలు, ముగ్గుల పోటీలు తదితర చక్కని కార్యక్రమాలు. నిర్వహించబడ్డాయి. ఈ పోటీలలో విజేతలకు నిలిచిన డ్వాక్రా మహిళలకు బహుమతులు పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో. ముఖ్యఅతిథులుగా తెలంగాణ రెవెన్యూ, గృహనిర్మాణం, సమాచార పౌరసంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి. స్థానిక శాసనసభ్యులు జారె ఆదినారాయణ పాల్గొని డ్వాక్రా మహిళలకు సుమారు రూ 2 కోట్లు 50 లక్షల విలువైన చెక్కులను అందజేశారు. ఈ కార్యక్రమం గ్రామీణ మహిళల ఆత్మవిశ్వాసాన్ని పెంపొందించడంతోపాటు, వారి సామాజిక, ఆర్థిక స్థితిగతుల బలోపేతానికి దోహదపడనుంది.. ఈ కార్యక్రమంలో అశ్వారావుపేట మండల నాయకులు జూపల్లి రమేష్. కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు తుమ్మ రాంబాబు. జూపల్లి ప్రమోద్. అన్ని మండలాల సీనియర్ నాయకులు.ఉన్నత స్థాయి అధికారులు, మండల స్థాయి అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# అనాధాశ్రమంలో సంఘ సేవకుడు ఒగ్గు శ్రీశైలం యాదవ్ జన్మదిన వేడుకలు

**అక్షరవిజేత, వికారాబాద్ ప్రతినిధి**



వికారాబాద్ జిల్లా మోమిన్ పేట మండల కేంద్రంలో ఉన్నటువంటి చిల్డ్రన్స్ చారిటేబుల్ ట్రస్ట్ అనాథ బాల బాలికల మధ్య సంఘ సేవకుడు ఒగ్గు శ్రీశైలం యాదవ్ జన్మదిన వేడుకలు బుధవారం ఘనంగా నిర్వహించారు. అనాధ విద్యార్థులతో కేక్ కట్ చేయించి విద్యార్థులకు భోజనాలు నోటు పుస్తకాలు బహుమతిగా అందజేశారు. మొరంగ పల్లి గ్రామానికి చెందిన మాజీ ఎంపీపీ ఒగ్గు మల్లయ్య యాదవ్ తనయుడు ఒగ్గు శ్రీశైలం యాదవ్ జన్మదిన వేడుకలు అనాధ విద్యార్థుల మధ్య జరుపుకోవడం ఎంతో ఆనందంగా ఉందని శ్రీశైలం యాదవ్ తెలిపారు. ఆయనతోపాటు విద్యార్థులు బంధుమిత్రులు ఆయనకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో శివకుమార్, శ్రీనివాస్, చింటూ, రఘుపతి రెడ్డి, మధుకర్ రెడ్డి, ఆకాష్, విష్ణువర్ధన్ రెడ్డి, లక్ష్మీకాంత్, ప్రశాంత్, శ్రీశైలం, అనిల్, ప్రవీణ్, శంకర్, రహీం, వెంకట్ రెడ్డి, సాయికుమార్ తదితరులు పాల్గొన్నారు.

# పరకాల పట్టణంలో మెడికల్ షాపు ప్రారంభోత్సవం ఎమ్మెల్యే రేవూరి..!



**అక్షర విజేత, పరకాల/ హన్మకొండ**

హనుమకొండ జిల్లా పరకాల పట్టణ కేంద్రంలో నూతనంగా ఏర్పాటు చేసిన శ్రీ మహాన్ మెడికల్ అండ్ జనరల్ స్టోర్ ను పరకాల శాసనసభ్యులు రేవూరి ప్రకాశ్ రెడ్డి ప్రారంభించినారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. పరకాల పట్టణంలో ఈ షాపు ప్రారంభించడం తనకు ఎంతో సంతోషంగా ఉందని ఆయన అన్నారు. ప్రజలకు ఈ షాప్ ద్వారా అత్యుత్తమైన సేవలందించాలన్నారు. సరసమైన ధరలకు సరుకులు అమ్మి ప్రజల మన్ననలు పొందాలని అన్నారు. బ్రాండెడ్ మెడిసిన్ ప్రజలకు అందించి ప్రజల ఆరోగ్యం పట్ల శ్రద్ధ వహించాలన్నారు. ఈ కార్యక్రమంలో పలువురు కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

# మహిళల ఆర్థిక అభివృద్ధికి ఇందిరా మహిళా శక్తి దోహదం

- ప్రావిణ్య ,జిల్లా కలెక్టర్.
- పటాన్చెరులో ఇందిరా మహిళ శక్తి సంబరాలు
- వడ్డీ లేని రుణాలు పంపిణీ
- ఇందిరా మహిళా శక్తితో మహిళల జీవితాల్లో వెలుగులు






**అక్షర విజేత పటాన్చెరువు**

ఇందిరా మహిళా శక్తి పథకం ద్వారా మహిళల జీవితాల్లో ప్రభుత్వం వెలుగులు నింపుతున్నదని సంగారెడ్డి జిల్లా కలెక్టర్ ప్రావీణ్య అన్నారు. బుధవారం పటాన్చెరువు లో జరిగిన నియోజకవర్గ స్థాయి ఇందిరా మహిళా శక్తి సంబరాలకు స్థానిక ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి, గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ అంజిరెడ్డి లతో కలిసి హాజరయ్యారు . ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడారు. ప్రభుత్వం స్వయం సహాయక సంఘాల మహిళలకు వడ్డీ లేని రుణాలు అందించడం ఇందిరా మహిళా శక్తి పథకం ద్వారా స్వయం ఉపాధి పథకాలకు పెద్ద ఎత్తున నిధులు మంజూరు చేయడం బ్యాంకు లింగేజి రుణాలు మంజూరు చేయడం ద్వారా మహిళల జీవితాల్లో వెలుగులు నింపుతున్నది అన్నారు. స్వయం సహాయక సంఘాల మహిళలు ప్రభుత్వం కల్పిస్తున్న అవకాశాలను సద్వినియోగం చేసుకొని ఆర్థికంగా అభివృద్ధి చెందుతున్నట్లు తెలిపారు. పటాన్చెరు నియోజకవర్గం లోని అమీనాపూర్ ,గుమ్మడిదల ,జిన్నారం ,పటాన్ చెరువు ఎస్ హెచ్ జి గ్రూపు సభ్యులకు బ్యాంకులింకేజ్ రుణాలు కింద ముప్పై ఆరుకోట్ల నలభై నాలుగు లక్షల పద్దెనిమిది వేల రూపాయలు (36 ,44,18000) , అలాగే ఐదుగురు సభ్యులకు ప్రమాద భీమా , మరియు లోన్ భీమా ఇన్సూరెన్సు క్లెయిమ్ కింద పన్నెండు లక్షల యాభై వేల తొమ్మిదివందల తొంభై మూడు రూపాయలు చెక్ లను పంపిణి చేశారు . ప్రభుత్వం స్వయం సహాయక సంఘాల మహిళలకు వడ్డీ లేని రుణాలు అందించడంతోపాటు, ప్రమాద బీమా ను కూడా కల్పిస్తుంది అన్నారు. బ్యాంకు లింకేజీ శ్రీనిధి ద్వారా మహిళలకు రుణాలు అందజేయాలని లక్ష్యంగా పెట్టుకున్నట్లు తెలిపారు . మహిళా శక్తి కార్యక్రమంలో భాగంగా జిల్లాలో పెట్రోల్ పంపు, మహిళా శక్తి క్యాంటీన్లు విజయవంతంగా నడుస్తున్నట్లు తెలిపారు. మహిళలు వ్యాపార రంగంలో రాణించడం కోసం మహిళా శక్తి కార్యక్రమం ఉపయోగపడుతుందన్నారు. మహిళలు తయారు చేసే ఉత్పత్తులను మార్కెటింగ్ పై ప్రత్యేక దృష్టి సారించినట్లు తెలిపారు. పీఎం కౌశల్ యోజన కింద స్వయం సహాయక సంఘాల మహిళలకు సోలార్ యూనిట్లు ఏర్పాటుకు కూడా రుణాలు అందజేయనున్నట్లు కలెక్టర్ తెలిపారు. వీటితోపాటు అన్ని ప్రభుత్వ పాఠశాలలో అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీలను మహిళా సంఘాల సభ్యులతో ఏర్పాటుచేసి ప్రభుత్వ పాఠశాలలో జరిగే అభివృద్ధి పనులు మహిళా సంఘాల సభ్యులతో జరిపేలా ప్రభుత్వం చర్యలు తీసుకున్నట్లు తెలిపారు.రానున్న రోజుల్లో మహిళలకు ఇంకా ఎక్కువ మొత్తంలో రుణాలు అందజేసి ప్రభుత్వ సహాయాన్ని అందజేసి మహిళలు ఆర్థికంగా అభివృద్ధి చెందేందుకు జిల్లా గ్రామీణ అభివృద్ధి సంస్థ మెప్మా ల ఆధ్వర్యంలో సంయుక్తంగా కృషి చేస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో పటాన్ చెరువు నియోజకవర్గ ప్రత్యేక అధికారి దేవుజ, సంబంధిత శాఖల అధికారులు ఎస్ హెచ్ జి సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ పాఠశాలలో నోట్ బుక్స్ పంపిణీ

**- బీజేవైఎం మండల ప్రధాన కార్యదర్శి కొండ బాలకృష్ణ**



**అక్షర విజేత గజ్వేల్ :**

సిద్దిపేట జిల్లా మర్కూక్ మండల పరిధిలోని చేబర్తి గ్రామంలో గల ప్రాథమిక పాఠశాలలో చదువుతున్న మర్కుక్ మండల బీజేవైఎం మండల ప్రధాన కార్యదర్శి కొండ బాలకృష్ణ కూతురు కొండ ఉద్వీక పుట్టిన రోజు సందర్భంగా బుధవారం రోజు పాఠశాల విద్యార్థులకు నోట్ బుక్స్,కలర్ పెన్సిల్ లు పంపిణీ చేశారు.అనంతరం పాఠశాల ఆవరణలో రెండు చెట్లు నాటారు.ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు నర్సింలు మాట్లాడుతూ ఉద్విక పుట్టిన రోజు నాడు పాఠశాలలోని విద్యార్థులందరికీ నోట్ బుక్స్,కలర్ పెన్సిల్ లు అందజేసినందుకు కొండ బాలకృష్ణ కు ఉపాధ్యాయులు,విద్యార్థుల తరుపున కృతజ్ఞతలు తెలిపారు.అనంతరం బాలకృష్ణ మాట్లాడుతూ మా కూతురు పుట్టిన రోజును పురస్కరించుకుని విద్యార్థులకు తమకు తోచిన సహాయం చేయడం జరిందని అన్నారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు,విద్యార్థులు,యువకులు తదితరులు పాల్గొన్నారు.



# ఏక్ పెడ్, మా కే నామ్ "ఒక చెట్టును నాటండి హైదరాబాద్ మేయర్

**అక్షర విజేత, కుత్బుల్లాపూర్**

కుత్బుల్లాపూర్ గాజులరామారంలోని షిరిడి హిల్స్ లో వన మహోత్సవం చెట్టు నాటే కార్యక్రమంలో భాగంగా కమిషనర్ కర్ణన్ తో కలిసి హైదరాబాద్ మేయర్ గద్వాల్ విజయలక్ష్మి మొక్కలు నాటారు. అనంతరం వారు మాట్లాడుతూ ఆరోగ్యకరమైన గ్రేటర్ హైదరాబాద్ కోసం ఈ సంవత్సరం గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ లో 25 లక్షల మొక్కలు నాటాలని మేము లక్ష్యంగా పెట్టుకున్నాము మనమందరం దోహదపడదాం మీ తల్లి పేరు మీద "ఏక్ పెడ్, మా కే నామ్"ఒక చెట్టును నాటండి మరియు స్థిరమైన భవిష్యత్తును నిర్మించడంలో మాకు సహాయపడండి. పచ్చని భవిష్యత్తును నిర్మించుకుందాం తెలిపారు ఈ కారిక్రమంలో అధికారులు తదితరులు పాల్గొన్నారు.



# ఉత్తమ ప్రతిభావంతమైన సంఘముగా తుర్కయంజాల్ రైతు సేవ సహకార సంఘం.

**ఉత్తమ సంఘ అధ్యక్షులుగా కొత్త కుర్మ సత్తయ్య, ఉత్తమ సీఈఓగా రాందాస్.**

**అక్షర విజేత, ఇబ్రహీంపట్నం :-**



తుర్కయాంజల్ రైతు సేవా సహకార సంఘం నాబార్డు 44 వ వ్యవస్థాపక దినోత్సవము సందర్భంగా మంగళవారమున నాబార్డ్ తెలంగాణ రీజినల్ ఆఫీస్ హైదరాబాద్ లో జరిగిన కార్యక్రమంలో సహకార, జౌళి శాఖల మంత్రివర్యులు తుమ్మల నాగేశ్వర రావు, నాబార్డ్ సిజిఎం బి.ఉదయ భాస్కర్, టిజిసిఏబి చైర్మన్ ఎం.రవీందర్ రావు, ఆర్సిఎస్ సురేంద్రమోహన్ ఐఏఎస్, ఎన్ఓఎఫ్ఎస్సిఏబి చైర్మన్ కె.రవీందర్ రావుల సమక్షంలో సహకార, జౌళి శాఖల మంత్రి తుమ్మల నాగేశ్వర రావు చేతుల మీదుగా అత్యుత్తమ పనితీరు అవార్డును అందుకున్నారు. తుర్కయంజాల్ రైతు సంఘం ద్వారా గోదాముల నిర్వహణ, లాకర్ల సదుపాయము, రైతులకు నాణ్యమైన ఎరువుల సరఫరా, వ్యవసాయ, వ్యవసాయేతర ఆర్థిక సేవలు, సంఘ ఆధ్వర్యములో చేపట్టిన సామాజిక కార్యక్రమాలు, సంఘము ఉత్తమ పనితీరు కనబరిచినందుకు గాను సంగముకు ఉత్తమ ప్రతిభావంతమైన సంఘముగా భావించి, సంఘ అధ్యక్షులు కొత్తకురుమ్మ సత్తయ్య (డిసిసిబి చైర్మన్, టిజిసిఏబి వైస్ చైర్మన్)కి, సంఘ సీఈవో వై.రాందాస్ లకు అప్రీసియేషన్ సర్టిఫికెట్ మెమ్నెంటో అందించడము జరిగినది.

printed , published and owned by DR.B.ANILKUMAR, @ 407 THARNAKA , HYDERABAD , Telangana state.published at DAIWIK PUBLICATIONS pvt.ltd.printed at SNEHITHA PRINTERS H.NO:2-6 , Warangal Dist.Telangana state ,EDITOR DR.B.ANILKUMAR ,RNI NO TELTEL/2021/ 81079, cell :7702866885 ,vijethatelugudaily@gmail.com